
2లో...

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 10, ఏప్రిల్ 2026 16 పేజీలు




# ఏరివేత షురూ!

## ఆసరా జాబితా ఆధారంగా రేషన్ కార్డుల పరిశీలన

**చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగింపునకు కసరత్తు**

**ప్రతినెలా ఐదు లోపు వివరాలు ఇవ్వాల్సిందే**

**స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్న పౌర సరఫరాల శాఖ అధికారులు**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొనసాగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన**



యాదాద్రి భువనగిరి బ్యూరో

ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ కార్డుల ఏరువేత ప్రక్రియ వేగం పుంజుకుంది. ఆసరా పింఛన్ జాబితాలను ప్రామాణికంగా తీసుకుని, అర్హులైన వారికి మాత్రమే రేషన్ సదుపాయం అందేలా ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించింది. చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగించడం, అనర్హులను గుర్తించడం, నకిలీ కార్డులను రద్దు చేయడం లక్ష్యంగా పౌర సరఫరాల శాఖ అధికారులు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు.ప్రభుత్వం నుంచి వచ్చిన స్పష్టమైన ఆదేశాల మేరకు ప్రతి నెల 5వ తేదీ లోపు మండలాల వారీగా పూర్తి వివరాలను సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంటింటికీ వెళ్లి రేషన్ కార్డుల అర్హతను పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద కార్డులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిపై వివరమైన విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే రెవిన్యూ శాఖకు పెద్ద ఎత్తున అనుమానితుల జాబితాలు చేరాయి. ఈ జాబితాల ఆధారంగా అధికారులు ఫీల్డ్ తనిఖీలు నిర్వహిస్తుండగా, నిబంధనలు విస్మరించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకుసిద్ధమవుతున్నారు. ఒకే కుటుంబానికి ఒకటి కంటే

2లో..


2లో..

**విచారణకు సంఘ బంధం సభ్యులు డిమాండ్**

**అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందన లేదు**

# శ్రీనిధిలో.. రూ.30లక్షల.. భారీ అవినీతి?

సూర్యాపేట, ప్రభాతవార్త : పట్టణ పరిధిలోని నూతనం గా మున్సిపాలిటీలో విలీనమైన ఖాసింపేట (4వవార్డు) గ్రామంలో శ్రీనిధి సంఘంలో సుమారు 30 లక్షల రూపాయల మేరకు భారీ అవినీతి జరిగిందన్న ఆరోప ణలు కలకలం రేపుతున్నాయి. గత కొన్ని సంవత్స రాలుగా శ్రీనిధిలో లక్షల రూపాయల అవినీతి జరుగుతోందని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడానికి వీబీకే వేల రూపాయల్లో లంచం డిమాండ్ చేస్తోందని పలువురు మహిళలు ఆరోపిస్తు న్నారు. సంఘబంధంపై పూర్తిస్థాయి విచారణ చేపడితే మరెన్నో అక్రమ లావాదేవీలు బయట పడతాయని వారు అంటున్నారు. 14 ఏళ్ల క్రితం 9 లక్షలు తీసుకొని, సంఘ సభ్యులు ప్రశ్నించగా నా దగ్గర డబ్బులు లేవు అని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తుంది. మహిళల అభివృద్ధి కోసం శ్రీనిధి ద్వారా

# సిబ్బంది కొరతతో ఇబ్బంది

**ఏళ్ల తరబడి జరగని నియామకాలు**

**గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్న ఉపాధి పనులు**

**అదనపు బాధ్యతలతో తప్పని అవస్థలు**

**ప్రభుత్వ ఆదేశాలకై ఎదురుచూపులు**

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మరో రెండు నెలల పాటు గ్రామాల్లో పలు రకాల పనులు చేపట్టి పూర్తిచేసేందుకు ఒకవైపు కూలీలు మరోవైపు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి లో చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో సిబ్బంది కొరత ఇబ్బంది కలిగిస్తుంది. రోజు పనులు జరిగే వద్ద ఫీల్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉంటారు.

2వ పేజీలో..

## పాఠశాల ప్రాంగణంలోకి

# మురుగు నీరు

**దుర్వాసనతో విలవిల్లాడుతున్న విద్యార్థులు**

**నూతనకల్‌లోని పీఎం శ్రీ జిల్లా ఉన్నత పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం**

**పాఠశాలలోకి మురుగు రాకుండా చూడాలని కోరుతున్న విద్యార్థులు**

2లో..

నూతనకల్, ప్రభాతవార్త

ఆరోగ్య కారణమైన వాతవరంలో విద్యార్థులు విద్యను అభ్యసించాల్సి ఉండగా, మండల కేంద్రమైన నూతనకల్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోకి గ్రామంలోని మురుగు నీరు అంత





## ఏరువేత షురూ

### మొదటి పేజీ తరువాయి..

ఎక్కువ కార్డులు ఉండటం, ఆదాయ పరిమితిని మించి ఉన్నా బీపీఎల్ కార్డులువిని యోగించడం, చిరునామా మారినా కార్డులు కొనసాగించడం, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగించకపోవడం వంటి అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.జిల్లాల వారీగా పరిశీలిస్తే, యాదాద్రి భువనగిరి జిల్లాలో 10,870 రేషన్ కార్డులు అనుమానిత జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నల్గొండ జిల్లాలో 17 వేల పైచిలుకు కార్డులు అనుమానాస్పదంగా తేలాయి. మొత్తం ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 40 వేలకుపైగా కుటుంబాలు ఈ జాబితాలో చేరడం పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తోంది.ఈ ప్రక్రియలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు కూడా అధికారులు సిద్ధమయ్యారు. నిజమైన లబ్ధిదారులు అన్యాయానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, అర్హులైనవారికి మాత్రమే రేషన్ అందేలా చర్యలు చేపడుతు న్నారు.పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు స్పష్టంగా హెచ్చరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. నకిలీ సమాచారం ఇచ్చి రేషన్ కార్డులు పొందిన వారిపై కేసులు నమోదు చేసే అవకాశముందని తెలుస్తుంది.మొత్తానికి, రేషన్ కార్డుల ఏరువేత ప్రక్రియ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెద్ద ఎత్తున కొనసాగు తుండగా, ఈ చర్యలతో నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలో ఈ తనిఖీలు మరింత వేగవంతం కానున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్గొండ జిల్లాలో 1051 రేషన్ షాపుల ద్వారా 5 లక్షల 39 వేల 864 మంది లబ్ధిదారులకు, సూర్యాపేట జిల్లాలో 611 రేషన్ షాపుల ద్వారా 3 లక్షల 20వేల 147 మందికి ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2లక్షల50వేల784 మంది లబ్ధిదారులకు ప్రతినెల రేషన్ బియ్యాన్ని పొందుతున్నారు. యాదాద్రి జిల్లాలో విడుదల ఐనఅనుమానతల జాబిత ఇదే..యాదాద్రి భువనగిరి జిల్లాలో రేషన్ కార్డుల పరిశీలనలో భాగంగా నిర్వహించిన రెండు దశల గణాంకాలు సంచలనంగా మారాయి. మొదటి దశతో పోలిస్తే రెండో దశలో కార్డుల సంఖ్య అనూహ్యంగా పెరగడం చర్చనీయాంశంగా మారింది. అధికారిక లెక్కల ప్రకారం మొదటి దశలో అనుమానిత కుటుంబాల కింద 1,717 రేషన్ కార్డులు మాత్రమే గుర్తించబడగా, రెండో దశలో ఈ సంఖ్య 9,153కు చేరింది.మండలాల వారీగా సదరు జాబితాలను స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇందులో 404 కుటుంబాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపితే అందులో 256 కుటుంబాలు నిబంధనలకు విరుద్ధంగా రేషన్ కార్డులు పొందినట్లు వెల్లడైనట్లు తెలుస్తుంది . రాజపేట మండలంలో 56 కుటుంబాలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే 56 కుటుంబాలు కూడా నిబంధన విరుద్ధంగా, బొమ్మలరామారం మండలంలో 82 కుటుంబాలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే 77 కుటుంబాలు నిబంధనలు విరుద్ధంగా కార్డులు పొందినట్లు వెల్లడైనట్లు సమాచారం . ఇది ఇలా ఉండగా సివిల్ సప్లై అధికారులు వెల్లడించిన అనుమానిత రేషన్ కార్డుల కుటుంబాల జాబితాలు ఇలా ఉన్నాయి .మోత్కూర్ మండలంలో మొదటి దశలో 66 కార్డులు ఉండగా రెండో దశలో 307గా నమోదయ్యాయి. రాజాపేటలో 58 నుండి 344కు, బీబీనగర్లో 77 నుండి 548కు, భువనగిరిలో 106 నుండి 445కు పెరిగాయి. బొమ్మలరామారం మండలంలో 44 కార్డులు ఉండగా రెండో దశలో 345కు చేరాయి.అడ్డగూడూరు మండలంలో మొదటి దశలోనే 164 కార్డులు ఉండగా రెండో దశలో 265గా నమోదయ్యాయి. ఎం.తుర్కపల్లి మండలంలో 46 నుండి 173కు పెరిగాయి. చౌటుప్పల్ మండలం జిల్లాలోనే అత్యధికంగా నిలిచి మొదటి దశలో 145 కార్డులు ఉండగా రెండో దశలో 1,531 కార్డులు నమోదు కావడం విశేషంగా నిలిచింది.

భువనగిరి అర్బన్ మండలంలో 141 నుండి 762కు, ఆలేరు మండలంలో 85 నుండి 371కు, ఆత్మకూరు (ఎం)లో 71 నుండి 286కు పెరిగాయి. మోటకొండూరు మండలంలో 37 నుండి 175కు పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వలిగొండ మండలంలో 108 నుండి 656కు, గుండాల మండలంలో 162 నుండి 319కు, యాదగిరిగుట్టలో 57 నుండి 489కు పెరిగాయి.

నారాయణపూర్ మండలంలో 134 నుండి 680కు, పోచంపల్లి మండలంలో 107 నుండి 919కు, రామన్నపేట మండలంలో 109 నుండి 538కు పెరుగుదల నమోదైంది.ఈ గణాంకాలను పరిశీలిస్తే చాలా మండలాల్లో రెండో దశలో కార్డుల సంఖ్య మూడు నుండి ఐదు రెట్లు పెరిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా చౌటుప్పల్, పోచంపల్లి, భువనగిరి అర్బన్, నారాయణపూర్ మండలాల్లో అధిక సంఖ్య నమోదు కావడం గమనార్హం. కొన్ని మండలాల్లో మొదటి దశలోనే అధిక సంఖ్య ఉండగా రెండో దశలో పెరుగుదల పరిమితంగా ఉండటం కూడా విశేషంగా కనిపిస్తోంది.జిల్లా వ్యాప్తంగా ఈ సంఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

## శ్రీనిధిలో 30 లక్షల భారీ అవినీతి?

### మొదటి పేజీ తరువాయి..

కిరాణం షాపు, గేదెల కొనుగోలు, ఇతర వ్యాపారాలకు రుణాలు ఇవ్వాల్సి ఉండగా, వ్యాపారం చేయని మహిళల వద్ద కూడా వేల రూపాయలు అక్రమంగా వసూలు చేసి రుణాలు శాంక్షన్ చేసినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడానికి వేలల్లో కమీషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. సంఘబంధం అధ్యక్షురాలు నిర్లక్ష్యాస్యూరాలు కావడం వీబీకేకి కలిసొచ్చిందని స్థానికులు చెబుతున్నారు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని అధ్యక్షురాలికి ఆశ చూపించి చెక్కులపై అడ్డగోలుగా సంతకాలు చేయించుకుని డబ్బులు డ్రా చేసుకున్నట్లు సమాచారం. ఒక తప్పును కప్పిపుచ్చడానికి మరెన్నో తప్పులు చేస్తున్నారని, దీనివల్ల అసలైన లబ్ధిదారులైన మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా భాగస్వామ్యంతో వారి ఆర్థిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన శ్రీనిధి పథకం లక్ష్యం నీరుగారిపోతోందని వారు మండిపడుతున్నారు. సంఘబంధం లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళా సంఘాలు, గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై సూర్యాపేట జిల్లా రీజనల్ మేనేజర్ని వివరణ కోరగా, ఇట్టి విష యంపై మాకు ఎలాంటి పిర్యాదు అందలేదు. ఎవరైనా సభ్యులు వచ్చి పిర్యాదు చేస్తే అట్టి సంఘంపై ఆడిట్ చేపడతాం. ఆ వివరాలను సంబంధిత అధికారులకు పూర్తి నివేదిక అందిస్తాం.

## పాఠశాల ప్రాంగణంలోకి మురుగు నీరు

### మొదటి పేజీ తరువాయి..

చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటిని పైపుల ద్వారా నేరుగా పాఠశాల ఆవరణలోకి వదిలేస్తుండటంతో తరగతి గదుల వెనుక భాగంలో నీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.సమస్యకు మూలం డ్రైనేజీ లేమి గ్రామంలో సరైన భూగర్భ మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో స్థానిక నివాసితులు తమ ఇళ్ల మురుగును పాఠశాల వైపు మళ్లిస్తున్నారు.రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది దుర్గంధం భరించలేని స్థాయికి చేరింది. ముఖ్యంగా క్లాస్ రూముల వెనుక వైపు నీరు చేరి ఉండటంతో పాఠాలు వినే పరిస్థితి లేదని



విద్యార్థులు వాపోతున్నారు.తరగతి గదుల్లో కూర్చోలేని పరిస్థితి నెలకొందని, దుర్వాసనతో తలనొప్పి, వాంతులు వస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. ఉపాధ్యాయులు క్లాస్ తో ముక్కు మూసుకొని పాఠాలు బోధించాల్సిన పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు పాఠం చెప్పడం కన్నా దుర్వాసన నుంచి కాపాడుకోవడమే పెద్ద పనిగా మారిందని ఉపాధ్యాయుడు పేర్కొంటున్నారు. నిల్వ ఉన్న మురుగు నీటి వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు భయపడు తున్నారు. ఇప్పటికే కొందరు విద్యార్థులు జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారని, పాఠశాలకు పంపాలంటేనే భయమేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పలుమార్లు మండల విద్యాశాఖ అధికారి, మండల ఉన్నత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. గ్రామ మురుగు నీరు పాఠశాలలోకి రాకుండా రోడ్డు వెంట పక్కా డ్రైనేజీ నిర్మించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ విద్యాలయ లక్ష్యం నెరవేరాలంటే ముందు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే పంచాయతీ రాజ్, విద్యాశాఖ సమన్వయంతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది.

ఎంఈఓ రాములు నాయక్ వివరణ కోరగా.. సమస్య నా దృష్టికి రాలేదని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు

## సిబ్బంది కొరతతో ఇబ్బంది

### మొదటి పేజీ తరువాయి..

అంతేకాకుండా ఈసీలు, ఏపీవోలు కూడా ఉపాధి పనులను రోజు పర్యవేక్షిస్తుంటారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ మేట్లు పనులను పరివేక్షించాల్సి వస్తుంది. అదేవిధంగా మండల పరిషత్ అధికారులు కూడా పనులను పర్యవేక్షిస్తున్నారు. 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటికేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రతిరోజు పనుల సంఖ్య పెరుగుతుంది. ఈ క్రమంలో పనులను పర్యవేక్షించాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1751 ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయాల్సి ఉండగా 1202 మంది మాత్రమే ప్రస్తుతము ఫీల్డ్ అసిస్టెంట్లుగా గ్రామాల్లో పనిచేస్తున్నారు. 500 పై చిలుకు ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల పై అదనపు భారం పడుతుంది. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు పక్క గ్రామాల బాధ్యతలను అప్పగించారు. దీంతో వారిపై పని భారం పడుతుంది. ఫీల్డ్ అసిస్టెంట్ లేనిచోట పలు సందర్భాల్లో పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా 258 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా 679 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉండగా 255 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేస్తున్నారు. కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు రాజీనామాలు చేసి వెళ్లిపోగా మరి కొంతమంది పలు కారణాలతో విధులకు రావడం లేదు. కొత్త గ్రామపంచాయతీలకు కూడా ఏర్పడ్డాయి. కొత్త గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో పక్క గ్రామాల వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. మూడు మాసాలకు ఒకసారి వేతనాలు వస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు జీ.రాంజీగా మార్చిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఉన్న సిబ్బంది పనులను పకడ్బందీగా గ్రామాల్లో చేపడుతూ పర్యవేక్షి స్తున్నప్పటికీ సిబ్బంది కొరత మాత్రం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు జరిగే వద్ద అధికారులు తగిన జాగ్రత్తలను తీసుకుంటున్నారు. కూలీలకు ఎండ దెబ్బ సోకకుండా ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఉదయాన్నే పనులకు వచ్చేలా చూసి ఎండ తీవ్రత పెరగకముందే పనులు ముగించుకొని కూలీలు ఇంటి ముఖం పడుతున్నారు. విధి నిర్వహణలో కూలీలకు ఏదైనా జరిగితే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు కూడా జాగ్రత్త పడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మరమ్మతు పనులను పూర్తి చేయాలి

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఏప్రిల్ 9**

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన తన ఛాంబర్లో పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతులు పై సమీక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సివిల్ పనులతో పాటు, డ్రైనేజీ, కిచెన్, మూత్రశాలలు, బాత్రూమ్ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, కంప్యూటర్ల వంటి అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు.ఈ పనులను వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ (దిశిళి) నిధుల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి , అంశాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని చెప్పారు. చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, పెద్ద పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి సంబంధిత శాఖల ద్వారా అమలు చేయాలని ఆదేశించారు.మైనారిటీ హాస్టళ్లు, పీఆర్ విభాగానికి చెందిన భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్, , డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను మరమ్మతు చేయాలి.అదేవిధంగా మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్లో పెండింగ్లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లకు వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్రెడ్డి, డీఈఓ భిక్షపతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయ్నేర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్ , శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిండిలో ముందస్తు బడిబాట

డిండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త,

ముందస్తు బడి కోసం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం ముందస్తు బడి కోసం బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల కరపత్రికలను విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని, వారి భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత మాది అని బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత మధ్యాహ్న భోజనంతో పాటు, పాఠ్యపుస్తకాలు అందించబడతా యన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతాంజలి, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు హరియా, యాదయ్య, రాంబాబు, సత్యనారాయణ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవల బలోపేతానికి కృషి



నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 09

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా పలు ముఖ్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా అంగన్వాడీ సూపర్వైజర్లు మరియు టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ స్మార్ట్ ఫోన్లు అంగన్వాడీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫార్ములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులలో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు నిర్వహించబడనున్న "పోషణ పక్షం" ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో పోషకాహారంపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకర జీవనశైలిపై దృష్టి సారించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఆగా అస్రా అంజుమ్, సూపర్వైజర్లు సరిత, అంజమ్మతో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు మరియు అధికారులు పాల్గొని చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి

నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 09,



అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపన్న హస్తమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 499 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.1. 78 కోట్ల విలువైన చెక్కులను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు. నకిరేకల్లో త్వరలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ట్రామా కేర్ సెంటర్కు కూడా మంజూరైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం టిఫిన్ సదుపాయం కల్పిస్తున్నామని, కడపర్తిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో డిండి, బ్రహ్మణవెల్లంల, అయిటిపాముల, శివన్నగూడెం ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదని, ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే సంవత్సరం నుంచి 25 పాఠశాలలో ఐఐటీ కోచింగ్ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్లు గుత్తా మంజులమాధవ్ రెడ్డి, నర్రా వినోదమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు చేవుగోని రజితశ్రీనివాస్, పందిరి గీతరమేష్, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, బత్తుల ఉశయ్య, పెద్ది సుకయ్య, నకిరేకంటి ఏసుపాదం, కంపాసాటి శ్రీనివాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## కళమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 09

నకిరేకల్ నియోజకవర్గం నార్కట్పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పంజాల కళమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కును గురువారం నకిరేకల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంపై ఎమ్మెల్యే ప్రభుత్వం తరఫున భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, చెరువుగట్టు ఆలయం మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, కాంగ్రెస్ నాయకుడు యాదగిరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ సహాయాన్ని అభినందిస్తూ, పేద ప్రజలకు ఆరోగ్య సేవలకు ఆర్థిక సహాయని అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వామివారి మాస కల్యాణం

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 09



నార్కట్పల్లి పట్టణ కేంద్రం లోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం స్వామివారి మాస కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య, కల్యాణ తంతు ఘట్టాలను వివరిస్తూ ఆద్యంతం ఆధ్యాత్మిక భావనతో కార్యక్రమం కొనసాగింది. భక్తులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన మాస కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రతినెల నిర్వహించే మాస కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్, పాలకవర్గం సభ్యులు, అర్చకులు కోరారు.

## అజయ్ మృతికి మధు రెడ్డి నివాళులు

కట్టంగూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త,

మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఊట్కూరు అజయ్ ఆకాల మరణంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నపురెడ్డి మధు రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు అజయ్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల శంకర్, వార్డు సభ్యులు చింత పల్లి నరేందర్, చింతల బాలు రజక, గడ్డం యాదయ్య, హనుమంతు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు కత్తుల సామేలు, , కట్ట శంకర్ పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 09

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ . రమేష్ తెలిపారు. గురువారం నార్కట్ పల్లి మండలంలోని పోతినేనిపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, ఈ వైరస్ వలన పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఏ . రవినాయక్. సిబ్బంది ఎల్ ఎస్ ఏ ఎండీ . రియాజుద్దీన్, ఓఎస్ .రియాజ్ . గోపాలమిత్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 09

నార్కెట్పల్లి మండలంలో నేడు ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ వైడెనింగ్ పనులలో భాగంగా రోడ్డు ఇరువైపులా ఉన్న ట్రాన్స్ఫార్మర్లు మరియు విద్యుత్ వైర్లు మార్చే పనులు చేపట్టనున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ పనులు పూర్తయ్యే వరకు నార్కెట్పల్లి టౌన్ పరిధిలో పవర్ సప్లై నిలిపివేయబడుతుంది. కావున వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని, అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

## మచ్చలేని మహానేత నర్రా రాఘవరెడ్డి



కట్టంగూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త,

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం ప్రముఖ నేత నర్రా రాఘవరెడ్డి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి నీతి, నిజాయితీ, నిబద్ధతతో మచ్చలేని మహానేతగా నిలిచారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం కట్టంగూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అవినీతి మరక అంటుకుండా నిత్యం ప్రజల పక్షాన పోరాడిన నాయకుడు నర్రా రాఘవరెడ్డి అని అన్నారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో గట్టిగా ప్రస్తావించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రస్తుతం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంజి మురళీధర్ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు గడగోజు రవీంద్రాచారి, జాల ఆంజనేయులు, పెంజర్ల కృష్ణ, ముస్కు రవీందర్, బొడ్డుపల్లి నరసింహులు, నిమ్మనగోటి రమేష్ పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలకు వీరేశం పరామర్శ



కట్టంగూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త,

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రాజకీయవేత్త నల్ల పండరి సతీమణి నల్ల చంద్రకళ అనారోగ్యంతో మరణించగా గురువారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన పున్న వెంకటేష్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, ఐతగోని నర్సింహాగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గోషిక అంజన్ కుమార్, చెరుకు సైదులు, కొంపెల్లి యాదయ్య గౌడ్, మాద సైదులు గౌడ్, కోమటి దశరథ, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శేఖర్ గౌడ్, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, మేడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకారం సంఘం చైర్మన్ నల్ల మృతి

కట్టంగూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త,

కట్టంగూర్ చేనేత సహకార సంఘం చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత నల్ల సత్యనారాయణ గురువారం సాయంత్రం అనారోగ్యంతో హైదరాబాదులో కన్నుమూశారు. సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, పలుమార్లు కట్టంగూర్ చేనేత సహకార సంఘం చైర్మన్ గా, డిసిసిబి డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహించారు. చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేవారు. నల్ల సత్యనారాయణ ఆకస్మిక మృతి తో పాటు, రెండు రోజుల క్రితం నల్ల సత్యనారాయణ సోదరుడు నల్ల పాండరి సతీమణి ఆకస్మిక మృతితో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. నల్ల సత్యనారాయణ మృతికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలి..

కోదాడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :



రవాణా రంగంపై మోయలేని భారంగా మారినా రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దుచేసి తమను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం పట్టణంలో లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యజమానులతో పాటు ముఖ్యంగా లారీ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గత ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండగా నిలిచామని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్, చంద్రమోళి, బాబా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఫీడర్లో నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని నడిగూడెం ట్రాన్స్కో ఎఇ ఎస్వి గణేష్ తెలిపారు. నడిగూడెం మండల కేంద్రంలోని వినియోగదారులకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలగనున్నందున సహకరించాలని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

:ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సరిత కోరారు. మండలంలోని సహకార సంఘాల , సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రబీలో పండించిన పంటను ఐకెపి సెంటర్లో బోనస్తో రైతులకు ధర లభిస్తుందన్నారు. రైతులు తేమశాతం లేకుండా దాన్యం సెంటర్లలో కాంటాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి బి రాజు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్, ఏటీఎం కరుణాకర్, కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్ ఐ మంజుల, ఏఈఓ మహిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాఘవరెడ్డి ఆశయాలను సాధించాలి

మునగాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :

తెలంగాణ సాయిధ పోరాట యోధుడు ప్రజా కళాకారుడు ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి , ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆశయాలను సాధించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. నర్సింహులగూడెం లో గురువారం జూలకంటి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభ నిర్వహించారు. రాఘవరెడ్డి ఆరుసార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా ప్రజల మనిషిగా ప్రజాభిమానం సురగొన్న ప్రజా కళాకారుడు 11వ వర్ధంతి సందర్భంగా మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించినట్లు తెలిపారు. ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ప్రజాభిమానం చోరగున్న నాయకుడుగా ఎదుగుతుంటే వారువలేని కిరాయి హంతకులు గుండాల చేతులో హత్య గావించబడినరని అన్నారు. 27వ వర్ధంతి సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మునగాల మండల కమిటీ పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, వ చంద్రయ్య, కృష్ణారెడ్డి,సాలిన్ రెడ్డి వెంకటన్న, వెంకటాద్రి వెంకట కోటమ్మ నాగయ్య పిచ్చయ్య నరసయ్య బ్రహ్మం మల్లారెడ్డి గోపయ్య ఉపేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి చేయాలి



నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త,:

ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు సహకరించాలని నడి గూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.గురువారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక శ్రద్ధ కనబరస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం పిఎస్ కాలనీ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి ఆరవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మీరాజుద్దిన్,కత్తి వెంకటేశ్వర్లు, కొమ్ము అహల్యా దేవి, వేపూరి పర్వతాలు, జుట్టుకొండ నవీన్,తో డేటి బాబు, నాగమణి, పి శ్రీధర్ పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం చదువుపై దృష్టి సారించాలి

నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



మండలంలోని ఈకే పేట తండా గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించి పర్యవేక్షిం చారు. పిల్లల ఆరోగ్యం చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణలో మెనూ పాటించాలని పిల్లలకు కావలసిన సౌకర్యాలను కల్పించాలన్నారు. పిల్లలకు అందజేస్తున్న సేవలు మరింత మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం, విద్యాభివృద్ధికి, క్రమశిక్షణ, సమగ్ర సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకొని పిల్లల్లో ప్రతిభను వెలికి తీసే విధంగా వారి మానసిక సామాజిక అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలు చేయాలన్నారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంతాపం



నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :

మండలంలోని ఈకే పేట గ్రామానికి చెందిన దేవ బత్తిని గాంధీ మృతి పట్ల బిజెపి నాయకులు సంతాపం తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు కవితా రెడ్డి , నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య, బండారు వీరబాబు, రామకృష్ణ, రౌతు కళ్యాణ్, గురు స్వామి పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం

నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆయనను ఘనంగా సన్మానించి. స్వీట్లు పంపిణీ చేశారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, మండల కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి అప్పారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి అంజయ్య, సీనియర్ పెన్షనర్లు జి రామయ్య, సిహెచ్ విశ్వనాథం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

:రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్యం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడాతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఏరకం 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ రకం 2369 రూపాయలుగా నిర్ధారించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించే రైతులు తప్పక పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్ తప్పక తీసుకురావాలని సూచించారు. ధాన్యంలో తేమ,తాలు,మట్టి పెళ్లెలు లేకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్టూరి పుష్ప నాగేందర్ రెడ్డి, తహశీల్దార్ సోమపొంగు సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఆర్ ఐ గోపాలకృష్ణ, ఏపిఎం దుర్గాప్రసాద్, సీసీ సీనయ్య, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, ఏ ఈ ఓ రేణుక, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ రాణి, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసాని శివలింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిభిరం



నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :

మండలం లోని తెల్లబల్లి గ్రామం లో కత్రం ఆరోగ్య ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరం లోఅరవై మందికి ఆరోగ్య సమస్య లు ఉన్న గ్రామ ప్రజలకు ఉచిత మందులు పంపిణి చేశారు. ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ శిభిరం తెల్లబల్లి గ్ర్నామలో నిర్వహించడం పదవసారి అని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామకార్యదర్శి సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవూర ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు గురువారం మండల పరిధిలోని చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లయ్య యాదవ్, మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కొండలు ఏపీఎం రాందాస్ నాయక్ సీసీ సత్యనారాయణ, రాజయ్య, బొంగరాల జంగయ్య, బొంగరాల సురేందర్,



చెంచర్ల వేములమ్మ, కంసాలి మంగమ్మ, ప్రభాకర్ రెడ్డి, నాగేష్, వీరేష్, సిన్ని విజయకుమార్, ఆంజనేయులు, సంఘబంధల అధికారులు, సంఘబంధల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొనారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 9:**

రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్ అన్నారు. గురువారం అనుముల మండలంలోని యాచారం గ్రామంలో రైతు స్వయం కృషి ఎఫ్ పీ ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పీ ఓ ఏర్పాటు చేసిన కేంద్రానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. సబ్సిడీ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని కొత్తపల్లి, ఇబ్రహీంపేట, అనుముల గ్రామాల్లో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అరవింద్, ఆయా గ్రామాల సర్పంచ్ లు అలుగుల బ్రహ్మానంద రెడ్డి, కుందూరు స్వాతి రాజేందర్ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఏపీఎం



లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ గోవర్ధన్, కౌన్సిలర్లు దేపావతు ప్రసాదు, చిట్టిపోలు కర్ణ సాగర్ పిల్లి ఆంజనేయులు, నకిరేకంటి సైదులు, ఎడవల్లి రంజిత్, ఉడుతూరి కోటిరెడ్డి భాస్కర్ రెడ్డి కోట నాగిరెడ్డి, ఎఫ్ పీ ఓ డైరెక్టర్లు కాసాని జానయ్య, చెదురుబెల్లి రాములు, సీ ఈ ఓ మంద నర్సింహా, సత్యం, సీసీ సైదులు పాతనబోయిన సురేష్, రీక్కల సుధాకర్ రెడ్డి, కనకరాజు కొండలు, బూడిద ఏసు, మేకల సతీష్, రాజేష్ తరిమంగమ్మ, చిత్రంవెంకటమ్మ, లలిత సామ్రాజ్యం దేవకర్ణ అం డాలు సలోమి సైదమ్మ జ్యోతి చిత్రమ్ అంజయ్య కట్ల సైదులు శ్రీను మహేష్ డేవిడ్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**గుర్రంపోడు , ఏప్రిల్ 9, ప్రభాతవార్త :**

మండలంలోని కొప్పోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ అమెరికా ప్రధాన కార్యదర్శి నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు,నాగులవంచ పరశురామ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనంజయ్, సర్పంచులు మారపాక శంకర్,సింగం బాలకృష్ణ, సల్వాది సత్యవతి నగేష్, చెవ్వు రమేష్,మాజీ సర్పంచ్ సల్వాది నగేష్, ఉప సర్పంచ్



ఐతగోని వెంకటేశం,పార్టీ నాయకులు రామగిరి చంద్రశేఖర్ రావు, నాగులవంచ వెంకట శ్రీనివాస్ రావు, సింగం ప్రవీణ్,కామల్ల రాములు, ఐతగోని కృష్ణ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, వల్కి చంటి, కూనూరు సైదిరెడ్డి, నాగులవంచ నాగేశ్వరరావు, జక్కల సైదులు , ఐతరాజ ప్రసాద్, నీరుడు శ్రీను, ఐతరాజు నాగరాజు, పామన గుండ్ల వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,దోటి గణేష్, ఆవుల కృష్ణ, మామిడి నరేష్, ఆవుల కుమార్, బొల్లం నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఏప్రిల్, 9 :**



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గురువారం జెన్కో ఎస్ ఈ రఘురాం ప్రారంభించారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం పక్కన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రత్యేక భద్రత దళం, జెన్కో ప్రత్యేక భద్రత దళం ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెన్కో ఎస్ ఈ రఘురాం మాట్లాడుతూ డ్యాం,జెన్కో ప్రత్యేక భద్రతా దళాలు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, స్వచ్ఛభారత్ మొదలగు కార్యక్రమాలను నిర్వహించి ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావులచే ప్రశంసలు అందుకుటు వేసవికాలంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు, సాగర్ డ్యాం ఆర్ ఐ శ్రీనివాసరావు, జన్కో ఆర్ ఐ ప్రతాప్ నాయుడు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టీక్యా తండా సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని టీక్య తండ 220కేవీ సబ్ స్టేషన్లో మరమ్మతు పనులు పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు రూరల్ ఏఈ అమర్ సింగ్ నాయక్ గురువారం తెలిపారు. వెంకటాద్రి పాలెం, ఇండస్ట్రియల్ ఏరియా, శ్రీనివాసనగర్, దుబ్బ తండ, తుంగపాడు , నల్లగట్టు తండ, లావుడి తండ, సామ్యగానీ తండ, టీక్య తండ, కేశవ నగర్ కాలనీ, కొత్తూరు, భగ్య గోపసముద్రం, నందిపాడు, రవీంద్ర నగర్, ఐలపుర, చిల్లాపురం, ట్యాంక్ తండ, కొక్య తండ, మైసమ్మ తండలకి చెందిన గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవాం**

ఎన్ఎస్ యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతు విద్యా రంగంలో పారదర్శకత,సమాన అవకాశాలు,నాణ్యమైన విద్య.విద్యార్థుల ఫీజు,స్కాలర్‌షిప్‌లు సమస్యలు వంటి అంశాలపై ఉద్యమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే ఎన్ ఎస్ యు ఐ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు నోముల కమల్, జానకి రామ్, రాకేష్,ఆకాష్,రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్ వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బొమ్మ చిన్న మల్లేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో అతని కుటుంబాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి గురువారం పరామర్శించారు. 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని భార్య భాగ్యమ్మకు అందజేశారు. మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట ఐతగోని కృష్ణ గౌడ్, కుమార్, సర్పంచులు సింగం బాలకృష్ణ, అందుగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మండలం లో ప్రారంభం అయినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**హాలియా (తిరుమలగిరి సాగర్) ప్రభావార్త ఏప్రిల్ 09:**



మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలంలోని మూడు క్లస్టర్ లల్లో పది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తిరుమలగిరి ఆల్వాల తేట్టేకుంట బోయగూడెం సిల్గపురం రాజవరం నేతపురం మేగ్య తండా కొంపల్లి రంగుండ్ల చింతలపాలెం కేంద్రాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తుమలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ ఏపీఎం రాజేశ్వరి ప్రారంభించారు. తిరుమలగిరిలో స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలి అని రైతులకు తెలియపరిచారు. అదేవిధంగా ధాన్యం కేంద్రంలో రైతులకి ఎలాంటి ఇబంధులు కలిగిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దిలిప్ రెడ్డి చిట్టీ నారాయణ రెడ్డి పసుపులేటి కృష్ణ సీసీ శేఖర్ సాలయ్య మహిళా సంఘాలు సర్పంచ్ లు వార్డ్ మెంబెర్స్ రైతులు హమాలీ యూనియన్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధ ర

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్9**

మండలంలోని రాజన్న గూడెం, సూరెపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఆయన గురువారంఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాజన్న గూడెం గ్రామ సర్పంచ్ పాక లింగయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, శివ మారయ్య, డైరెక్టర్ దయాకర్ రెడ్డి,పోలె రవి,కాట్నం రవి, నరేందర్, దేవి రెడ్డి నాగిరెడ్డి పోలె డేవిడ్ , వట్టే మహేష్, వెంకటేశ్వర్లు అనంత రాములు , గోవర్ధన్, సీఈవో నల పరాజు. వెంకన్న, లింగయ్య రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కొండమల్లేపల్లి,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పెండ్లిపాకల గ్రామపంచాయతీ బాబ్లతండాలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నల్గొండ జిల్లా అగ్రగామిగా నిలుస్తుందన్నారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు.గతంలోకంటే ప్రస్తుతం మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామని తెలిపారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను



కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఏ గ్రేడ్ ధర 2389,బి గ్రేడ్ ధర 2369 అందిస్తున్నామని తెలిపారు.మిల్లర్లు కూడా రైతులను గౌరవించి వారికి ఇబ్బందులు తలెత్త కుండా చూసుకోవాలన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం లో గత పది సంవత్సరాలు లక్షల కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందని రైతు రుణమాఫీ చేయడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న నాటకాలకు ప్రజలు నవ్వుకుంటున్నారని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ శరత్ కుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి,మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మేకల శ్రీనివాస్‌యాదవ్,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ సభ్యులు రాంబాబు నాయక్, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి,ఏఈఓ మాధురి, పెండ్లిపాకల సర్పంచ్ బోయిని శేఖర్, కొర్ర రామ్‌సింగ్,మారుపాకుల సురేష్‌గౌడ్, లాలు నాయక్, మధునాయక్,బాలు నాయక్, గంధం సురేష్,సెంటర్ ఇన్చార్జ్ నరేష్,హరి,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళజోళ్ళు పంపిణీ

**చండూరు రూరల్,ఏప్రిల్9(ప్రభాతవార్త:**



కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పుల్లెంల గ్రామానికి చెందిన కంటి సమస్య ఉన్నవారు ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు.వారికి వచ్చిన కళ్ళజోలను గురువారం పుల్లెంల గ్రామంలో కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కముల వెంకన్న,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య,వడ్డగోని రాఘవేందర్,కాంగ్రెస్ నాయకులు మందడి శంకర్ రెడ్డి,ఇరిగి వెంకన్న,రసాల వెంకన్న,భూతరాజు బాలరాజ్,బద్ధుల పర్వతాలు,పోలె చంద్రయ్య,గందు కేశవులు,పాలకూరి బిక్షమయ్య,ఓర్సు వెంకన్న,కనెగోని శంకర్ పాక శ్రీను,పిన్నింటి సత్తిరెడ్డి,మందడి రాంరెడ్డి,మహమ్మద్ జానీమియా,బొబ్బలి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక



**కొండమల్లేపల్లి,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల సర్పంచ్ల ఫోరం ఎన్నికను గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రమావత్ రాజును కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి ప్రతిపాదించగా మిగతా సర్పంచులందరూ ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా ప్రమాద తులసిరామ్‌నాయక్,ఉపాధ్యక్షులుగా బోయిని శేఖర్, కార్యదర్శిగా వరద లక్ష్మి ్మ సర్దార్,కోశాధికారిగా తిరిగి రామకృష్ణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల సర్పంచులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.దేవరకొండ శాసనసభ్యులు నేనా వత్ బాలు నాయక్‌కు,మండల సర్పంచులకు,అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తుర్కపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బద్దూ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు .గ్రామంలో 91 పశువులకు పంపిణీ చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావూరి సుమన్ నాయక్ వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేంద్ర, గోపాలమిత్ర వీరు, రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ దవాఖానలో నూతన బోరు మోటార్

**మర్రిగూడ,ఏప్రిల్9,ప్రభాతవార్త:**



మర్రిగూడ లోని ప్రభుత్వ హాస్పిటల్‌లో శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి నిధుల నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ సహకారంతో మంజూరైన నూతన బోరు మోటార్‌ను మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హాస్పిటల్లో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి వేసవిని దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ వచ్చే రోగులకు నీటి ఇబ్బంది లేకుండా బోర్ మోటార్‌ను ఎమ్మెల్యే మంజూరు చేశారని తెలిపారు.నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్,హెడ్ నర్సులు లలిత,శ్రీదేవి,లూసి,జ్యోతి,సిస్టర్ అనురాధ,వార్డ్‌సభ్యులు యండి జమీర్,మహేశ్వరం యాదమ్మ రమేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్,కొండాపురం నరేష్, సీనియర్ జర్నలిస్ట్ మహేశ్వరం సతీష్,బట్టు చంద్రశేఖర్, అమంచ రమేష్,లాబ్ టెక్నీషియన్ బషీద్,ఆరోగ్యశ్రీ యదయ్య, పాల్గొన్నారు.

## చండ్ర ఆశయ సాధనకు కృషి చేద్దాం

**మోటకొండూర్, ఏప్రిల్ 09, ప్రభాత వార్త:**

భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అలుపెరగని పోరాటాల యోధుడు చండ్ర రాజేశ్వరరావు ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యానారాయణ అన్నారు.గురువారం మోటకొండూర్‌లోని చండ్ర 33 వ వర్ధంతిలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ˆమ్యూనిస్టు పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని, మార్క్సిస్ట్ సిద్ధాంతా లు నమ్మి, స్వాతంత్ర్య ఉద్యమం లో కీలక పాత్ర పోషంచి రాజకీయాల్లో అడుగుపెట్టినాడని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో ముఖ్య మైనదని,నైజాం పాలనలో రైతులు ఎదుర్కొంటున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన గొప్ప నాయకుడని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు ఉద్యమాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీని దేశవ్యాప్తంగా విస్తరణకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదెగాని మానిక్యం, ఆలేటి బాలరాజు, బీరకాయల మధు, జీ జీవులికపల్లి పాండు, బీరకాయల మల్లేశ్, జీవులకపల్లి నాగరాజు, నల్లమాస అంజయ్య, పేరపోయిన రాజయ్య, వంగపల్లి స్వామి, వంగపల్లి జాంగిర్, ఎత్తరి యాదగిరి, జనగాం రాములు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సంక్షేమమే నిజమైన అభివృద్ధి

**ఆలేరు, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

ఎస్‌సి ఆర్ ఈ సి సి ఎస్ ద్వారా ఉద్యోగుల సంక్షేమమే నిజమైన అభివృద్ధి అని సీసీఎస్ అధ్యక్షులు డాక్టర్ చిలుకు స్వామి అన్నారు. ఆలేరు లో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో గిఫ్ట్ పంపిణీ నిర్వహించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ డి. ఎలేందర్, చైర్మన్ తిరుపతిరావు, సీసీఎస్ డెలిగేట్ బి. శ్రీనివాస్, ఆఫీస్ బేరర్స్ వేణు, ఎన్. తిరుపతి, బి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## స్వామివారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 09 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం స్వామి అమ్మవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు పూలమాలతో స్వాగతం పలికారు గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలను స్వర్ణపుష్పార్చనను నిర్వహించారు అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు ఘనంగా ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్ ఆలయ ప్రధాన అర్చకులు కాండోరి వెంకటాచార్యులు సురేంద్రాచార్యులు డి ఈ ఓ నవీన్ కుమార్, ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు మంగళగిరి నరసింహమూర్తి వజ్జల లక్ష్మణాచార్యులు శ్రీనాథ ఆచార్యులు అధికారులు సీతారామచార్యులు సురేందర్ రెడ్డి చంద్రమోళి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చేయాలి



**యాదగిరిగుట్ట ఎప్రిల్ 09 (ప్రభాతవార్త) :**

ఎస్సీల సంక్షేమ పథకాలను ప్రభుత్వం ద్వారా అమలు అయ్యేలా చూడాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పక్షాన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కు ఆయన స్వ గృహంలో వినతి పత్రం ఇచ్చినట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే గౌరవ కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఎస్సీల సంక్షేమ పథకాలు అమలుకై మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరినట్టు ఆయన అన్నారు. అలాగే ఎస్సీలలో చాలామంది నిరుపేద జీవితాన్ని గడుపుతున్నారని వాళ్ళ అభివృద్ధికి ప్రభుత్వం దోహదం చేయాలని ఆయనను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు భూష్ మహేష్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసాగల్ రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ స్వామిజిల్లా కార్యదర్శి కొంపల్లి భాస్కర్ భువనగిరిమండల అధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి సేవలు చిరస్మరణీయం





**చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

:నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా నిలిచిన ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి సేవలు చిరస్మరణీయం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో దివంగత మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతిని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని రాఘవరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అసెంబ్లీలో గళమెత్తి వినిపించిన ఆయనలాంటి నాయకులు నేటి రాజకీయాల్లో కొరవడినట్లు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి యస్ఎల్బీసీ నీటిని తీసుకురావడంలో సీపీఎం శాసన సభ్యులతో పాటు నర్రా రాఘవరెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆరు పర్యాయాలు నకిరేకల్ ఎమ్మెల్యేగా, సిపిఎం శాసన సభా పక్ష నాయకుడిగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయన సేవలు మరువలేనివని, రాఘవరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌గా, సమితి అధ్యక్షుడిగా, నకిరేకల్ ఎమ్మెల్యేగా సేవలందించిన రాఘవరెడ్డి రైతులు, కూలీలు, కల్లుగీత కార్మికులు, గొర్రెల మేకల పెంపకందారులు, గ్రామ సేవకుల హక్కుల కోసం పోరాడి అనేక జీ.వోలను సాధించారని గుర్తుచేశారు. ప్రజా నాట్యమండలి కళాకారుడిగా ప్రజలను చైతన్యవంతులను చేసిన ప్రజల మనిషి అని అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మల్లం మహేష్, పెంజర్ల సైదులు, చింతపల్లి బయ్యన్న, మండల పార్టీ నాయకులు రాచకొండ శ్యాంసుందర్, శీలా రాజయ్య, అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, యాదయ్య, కల్లూరి కుమార స్వామి, మెట్టు నర్సింహా, పంది నరేష్, జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్, పాలమాకుల అర్జున్, చింతపల్లి క్రిష్ణయ్య, బూరుగు విజయ్, శ్రీను, నర్రా శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రమేష్, బాబురావు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డి మృతదేహానికి నాయకుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామ సీపీఎం సీనియర్ నాయకుడు నల్ల బుచ్చిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న వెలిమినేడు సర్పంచ్, పార్టీ జిల్లా నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను గ్రామంలోని బుచ్చిరెడ్డి నివాసానికి వెళ్లి మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం సభ్యుడిగా, చిట్యాల సామిల్ వర్కర్స్ యూనియన్ నాయకుడిగా ఆయన సేవలు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు నెలికంటి నర్సింహా, పంది నరేష్, అరూరి శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, యంపళ్ళ లచ్చిరెడ్డి, కందాటి మల్లారెడ్డి, యాదిరెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు



**కేతేపల్లి, ప్రభాతవార్త .ఏప్రిల్ 09,**

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ నాగలక్ష్మి, ఎంఏఓ పురుషోత్తం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన మౌలిక వసతులు, ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి త్వరితగతిన మిల్లులకు తరలించాలని, దిగుమతి అయిన ధాన్యానికి సంబంధించిన ట్రక్ షీట్లు వెంటనే సమర్పించి బిల్లులు పూర్తి చేసి రైతులకు ఎంఎస్పీ ధరను త్వరగా చెల్లించాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని మట్టిపెల్లలు, తాలు లేకుండా శుభ్రపరిచి 17 శాతం తేమ వచ్చే వరకు ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తేమశాతం, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ పర్యవేక్షణ అధికారి వంశీ, కేంద్రం నిర్వాహకులు, పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ విముక్తి, ఎస్ఎల్బీసీ పోరాటాల్లో నర్రా సేవలు చిరస్మరణీయం-



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**

ఫ్లోరైడ్ విముక్తి పోరాటం, ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణం కోసం జరిగిన ఉద్యమాల్లో నర్రా రాఘవరెడ్డి కీలక పాత్ర పోషించారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, మండల మాజీ కార్యదర్శి అరూరి శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే, సీపీఎం నేత నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి రాఘవరెడ్డి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఎస్ఎల్బీసీ లిఫ్ట్ పథకం అమలులో ఆయన సూచనలు కీలకమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధి అంటే నిబద్ధతతో ప్రజల్లో మమేకమై పనిచేయాలని, మాటలు కాకుండా పనితో సమస్యలు పరిష్కరించాలన్నారు. జీవితాంతం ప్రజల కోసం పోరాడి ఆశయాలకు కట్టుబడి నిలిచిన నాయకుడని స్మరించారు. అధికారులతోనూ తెలుగులోనే మాట్లాడి, ప్రజలకు కూడా తెలుగులోనే సమాధానాలు ఇవ్వాలని సూచించేవారని తెలిపారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు పంది నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నర్సింహా, గ్రామశాఖ కార్యదర్శులు అరూరి దుర్గయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి శంభయ్య, ఆడెపు రమేష్, మామిడి రాములు, బొంగు లక్ష్మినరసింహా స్వామి, కందాటి యాదిరెడ్డి, గోలి నరసింహా, వట్టిపల్లి యాదయ్య, యంపాల లచ్చిరెడ్డి, బొంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



**చిట్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులకు సూచించారు. గురువారం కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న వ్యవసాయ మార్కెట్ కార్యాలయ భవనానికి, 65 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ పరిధి నుండి చిట్యాల మార్కెట్ పరిధికి విలీనం అయ్యేలా ప్రభుత్వం జీవో ఇచ్చిందని తెలిపారు. తద్వారా చిట్యాల మార్కెట్ కు ఆదాయం పెరుగుతుందని వచ్చే ఆదాయంతో రైతులకు కావలసిన సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, కౌన్సిలర్లు, వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలకు సెల్ ఫోన్లు అందజేత

**చిట్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



నియోజకవర్గ కేంద్రంలోని గీత మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య ఏసీడీపీఓ వెంకటమ్మ సూపర్వైజర్ సునీత అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, పైళ్ళ పద్మ, అపర్ణ, జ్యోతి, గీత, రేణుక, పరమేశ్వరి, ధనలక్ష్మి, లలిత, అరుణ, దాచేపల్లి జ్యోతి, శోభ, మమత, జనకమ్మ తదితరులున్నారు.

## మాతా, శిశు సంక్షేమంలో అంగన్వాడీలు కీలకం

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 09,**

మాతా, శిశు సంక్షేమంలో అంగన్వాడీ టీచర్లు కీలకంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లకు గురువారం స్మార్ట్ ఫోన్లు పంపిణీ, ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫారాలు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల వివరాలు, పౌష్టికాహార పంపిణీ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడానికి ఈ ఫోన్లు



ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను ఆధునికీకరించే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. నియోజకవర్గంలోని పలు అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య నిర్వహిస్తున్న కేంద్రాలకు త్వరలో సొంత భవనాలు మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించే పోషణ పక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంగన్వాడీ సేవల ద్వారా పిల్లల పోషణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈసందర్భంగా చిట్యాల మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చేవగోని రజిత శ్రీనివాస్, సీడీపీఓలు లావణ్య, అంజూమ్, ఏసీడీపీఓ వెంకటమ్మ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు సునీత, భవాని, కళావతి, అంజమ్మ, సరిత, శారద, పద్మావతి, దాడి అరుణ, పైళ్ల పద్మ, అపర్ణ, జ్యోతి, గీత, రేణుక, పరమేశ్వరి, ధనలక్ష్మి, లలిత, అరుణ, జ్యోతి, శోభ, మమత, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సహజ వాయువు సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలి

**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఏప్రిల్ 9**

గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాలు,పరిశ్రమలు పంచాయత్ రాజ్, విద్యుత్ పోలీస్ శాఖల అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరి యు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాలలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో, ముఖ్యంగా వాణిజ్య విభాగంలో ఎల్‌పిజి లభ్యతపై ప్రభావం పడుతున్నందున, శివిబి సరఫరాను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (దిబిదీ) నెట్‌వర్క్‌లను వేగంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా శివిబి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 20 నుండి 50 వరకు పెంచే అవకాశం కల్పించబడింది . జిల్లాలో పనిచేస్తున్న మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా శివిబి నెట్‌వర్క్ విస్తరణ పనులు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ పనులను వేగవంతం చేయడానికి 24 గంటల పాటు పని చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అయితే, శబ్ద కాలుష్య నిబంధనలు ,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని



ఆదేశించారు. ఈ ప్రత్యేక అనుమతి ఈ సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. పైప్లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ అందివ్వడం తాగునీటి సరఫరా లాగే ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా, దిబిదీ పనులపై ఉన్న కాలానుగుణ ఆంక్షలను సడలించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను రాష్ట్ర నోడల్ అధికారిగా నియమించగా, పౌర సరఫరాల శాఖను శివిబి మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (వీలీద్బి) మధ్య సమన్వయం కోసం నియమించినట్లు చెప్పారు. వాణిజ్య మరియు పారిశ్రామిక లిశిబి వినియోగదారులు ముందుగా వీలీదిల వద్ద నమోదు చేసుకోవడం, అలాగే సంబంధిత సిటీ గ్యాస్ సంస్థ వద్ద శివిబి కోసం దరఖాస్తు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. శివిబికి మారేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటేనే 50 వరకు వాణిజ్య లిశిబి కేటాయింపుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖతో సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

# తాటికోల్‌లో "ఉపాధి హామీ" పనులపై మెరుపు తనిఖీలు.

**"నాణ్యత " లేని పనులు నిలిపివేయాలని అధికారుల ఆదేశం.**

**దేవరకొండ, ఏప్రిల్ 09,ప్రభాత వార్త**

: దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంపై గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు చేసిన ఫిర్యాదుల మేరకు క్వాలిటీ అండ్ కంట్రోల్ అధికారులు మెరుపు తనిఖీలు నిర్వహించారు.

**ఫిర్యాదులతో కదిలిన అధికారులు –**

క్షేత్రస్థాయిలో పరిశీలన బీఆర్ఎస్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, బీజేపీ నాయకులు పబ్బు సైదులు గౌడ్, సయ్యద్ తదితరులు ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పర్యటించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే పనులను పరిశీలించారు.ప్రహరీ గోడ పనుల్లో నాణ్యత లోపాలు వెలుగులోకి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించిన అధికారులు, ఆ పనిని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. వీఓ భవనం, ప్రహరీ గోడల నిర్మాణాలపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.



**ఒక నెలలో భవనం నిర్మాణం ఎలా సాధ్యం?**

స్త్రీ శక్తి భవనం వంటి నిర్మాణాలు కేవలం నెల రోజుల్లో పూర్తి చేయడం అనుమానాస్పదమని, ఇది నిబంధనలకు విరుద్ధమని అన్నారు. గతంలో అదే కాంట్రాక్టర్ చేసిన హైస్కూల్ భవనం ఏడాది లోపే దెబ్బతిన్నదని గుర్తుచేశారు.

**ప్రతి పైసాకు లెక్క ఉంటుంది :**

అధికారులు తనిఖీలపై స్పందించిన అధికారులు, ప్రతి రూపాయికి లెక్క ఉంటుందని, నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంత " ఇల్లు "



**దేవరకొండ, ఏప్రిల్ 09,ప్రభాత వార్త**

: దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని, ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టియాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయిం తీసుకుంది. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి దశల వారిగా సొంతింటి కల నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్ విజయ లక్ష్మి మల్లేష్, కవిత లచ్చిరాం, మాజీ సర్పంచ్ సత్యం, మీడియా కో ఆర్డినేటర్ నర్ర బాలు, నాయకులు ఉమామహేశ్వర్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఈ " కేవైసీ " పేరుతో ఉపాధి హామీ జాబ్ కార్డులు రద్దు చేయొద్దు.

**దేవరకొండ, ఏప్రిల్ 09,ప్రభాత వార్త :**

ఈ కేవైసీ పేరుతో ఉపాధి హామీ జాబ్ కార్డును తొలగించాలని ఆలోచనలు ఉపసంహరించుకొని పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ మెటీల సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ ఈ కేవైసీ పేరుతో ఇప్పటికీ 170 మంది కూలీలను ఉపాధి హామీ జాబ్ కార్డులు తొలగించి పనికి దూరం చేసి కూలీలను ఆర్థికంగా నష్టం చేయటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీయడం సాఫ్ట్ వెర్ ప్రాబ్లెమ్ తో ఫోటోలు మ్యాచ్ కాకపోవటం కూలీలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కూలీలు పనిచేసిన వారికి డబ్బులు రాకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్తగా పని కోసం కార్డు అప్లై చేసుకుంటే కార్డు ఇవ్వటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన విబిజి రామ్ జి చట్టం పేదల పొట్ట కొట్టే విధంగా ఉందని తక్షణమే చట్టం రద్దుచేసి పాత పద్ధతిలో కొనసాగించాలని, కొత్త జాబ్ కార్డులు ఇచ్చి పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్,మెటీలు బొడ్డు హైమావతి, సారశోభా, గౌని బాలమణి, డి జ్యోతి, రామచంద్రం, అనిత, ఆంజనేయులు,హైమ్మద్, తదితరులు పాల్గొన్నారు

# నకిలీ కరెన్సీ నోట్లతో మోసాలకు పాల్పడుతున్న విదేశీయుడు అరెస్ట్

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాత వార్త ఏప్రిల్ 09,**

నకిలీ నోట్లతో అమాయకపు ప్రజలను మోసం చేస్తున్న పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశస్థుడని నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీసులు అరెస్టు చేశారు . గురువారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి శరత్ చంద్ర పవార్ కేసు వివరాలు వెల్లడించారు. ఎస్పీ వివరాల ప్రకారం గోయిటా సౌంగలో అనే వ్యక్తి పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశం నుండి రెండు సంవత్సరాల క్రితం ఆఫ్రికన్ పండ్లు ,అక్కడి వస్తువులు విక్రయించే వ్యాపారం నిమిత్తం కర్నాటక స్టేట్ లోని బెంగళూరు కు వచ్చాడు . వీసా గడువు ముగిసిన తరువాత కూడా హైదరాబాదు లోని టోలీచౌకీ లో నివసిస్తున్నాడు. దీంతో నమ్మిన జానయ్య రూ 1 లక్ష అసలు కరెన్సీ ఇచ్చి నల్లని రంగు పూసిన రూ 5 లక్షల విలువ గల నకిలీ నోట్లను తీసుకున్నాడు . బాధితుడు ఇంటికి వెళ్లి ఆ కట్టను నిందితుడు ఇచ్చిన రసాయనంతో కడిగి చూడగా దానిలో ఎటువంటి మార్పు లేకపోవడం తో తాను మోసపోయినట్లు గ్రహించాడు. దీంతో తమను మోసంచేసిన వారిని పట్టుకోవాలని తన స్నేహితుడు నకరెకంటి అంబేద్కర్ సహాయంతో గోయిటా సౌంగలో ను సంప్రదించి తమ వద్ద రూ 2 లక్షలు అసలు నోట్లు ఉన్నాయని నకిలీ నోట్లు కావాలని కోరారు. దీంతో నోట్ల మార్పిడి కోసం తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చిన నిందితుడు గోయిటా సౌంగలో ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడు నుంచి నాలుగు కట్టల బ్లాక్ కలర్ నోట్ల సైజు కాగితాలు , కెమికల్ ,పౌడర్, సెల్ ఫోన్ ,4 500 రూపాయల నోట్లు స్వాదీనము చేసుకుని పలు సెక్షన్ లలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు . నిందితుడుపై మల్కాజిగిరి పోలీసు స్టేషన్ లో రెండు కేసులు నమోదు అయ్యాయని ఎస్పీ తెలిపారు . సిబ్బంది పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతు పనులను పూర్తి చేయాలి

**.నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త. ఏప్రిల్ 9**



గురువారం ఆయన తన ఛాంబర్లో పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతులు పై సమీక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సివిల్ పనులతో పాటు, డ్రైనేజీ, కిచెన్, మూత్రశాలలు, బాత్రూమ్‌ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, కంప్యూటర్ల వంటి అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు. ఈ పనులను వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ (దిళీళి) నిధుల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి , అంశాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని చెప్పారు. చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, పెద్ద పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి సంబంధిత శాఖల ద్వారా అమలు చేయాలని ఆదేశించారు. మైనారిటీ హాస్టళ్లు, పీఆర్ విభాగానికి చెందిన భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్, , డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను మరమ్మతు చేయాలి. అదేవిధంగా మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లకు వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డీఈఓ బిక్షపతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయిన్డేర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్ , శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరైవ్ ఆ లైవ్ వారోత్సవాన్ని విజయవంతం చేయాలి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 9**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వచ్చే సోమవారం (13 వ తేదీ) నుండి వారం రోజులపాటు అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని జిల్లా కలక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణ లో భాగంగా"అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశంపై సమీక్షిస్తూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుండి నిర్వహించే అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. 13 న గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని , తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని ,వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని, అలాగే మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలనిచెప్పారు. ,అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని చెప్పారు.అన్ని గ్రామాలలో రహదారి భద్రత కమిటీలు వేయడం జరిగిందని, అలాగే మున్సిపాలిటీలు ,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సైతం కమిటీలు వేయయడం జరిగిందని,జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి , రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మోత్కూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మోత్కూర్ మార్కెట్ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని మార్కెట్లోనే రైతుల అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని దళారులకు న మ్ముకొని మోసపోవద్దని తెలిపారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా రైతులకు ఉచిత కరెంటు, రేషన్ షాపులు సన్న బియ్యం, మరియు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి సరి అయిన ధరను కల్పించడం, ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. రైతులు కూడా నాణ్యమైన వరిధాన్యాన్ని మార్కెట్ తీసుకొచ్చి అమ్ముకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ట్రాన్స్పోర్ట్ మరియు బార్దాను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కూడా వేగవంతంగా చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా అధికారి రోజా రమణి, డిఎం హరికృష్ణ, డిసిఓ మురళి రమణ, పిడి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గద్దం స్వప్న,మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి సమీర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు, పేలపూడి వెంకటేశ్వర్లు, డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



:గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ బింగి అలివేలుమంగా శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గూడూరు గ్రామంలో 20 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు నూతన మహిళా భవనం ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభ మండల కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేశారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, సర్పంచ్ జాన్ సత్యనారాయణ పాలకవర్గంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్,బింగి సంజయ్ కుమార్, అంకర్ల శ్రీనివాస్,బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి,ఆర్ అండ్ బి ఏ ఈ, గ్రామ కార్యదర్శి నజీర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

రామన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రామన్నపేట మండల కేంద్రంలో ఇటీవల నూతన ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడంతో ఈ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యాలయాన్ని పట్టణ శివారులో ఏర్పాటు చేయడంతో ఇక్కడికి రాకపోకలు సాగించడానికి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. కనీస వసతులైన టాయిలెట్ల సౌకర్యం లేకపోవడంతో ఇక్కడికి వచ్చే ప్రత్యేకంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే కార్యాలయానికి ప్రహరీ గోడ లేకపోవడంతో రహదారిపై ప్రయాణించే వాహనాల తాకిడితో రోడ్డుపై ఉండే దుమ్ము ధూళి కార్యాలయానికి వచ్చే ప్రజలను ఉక్కిరి బిక్కిరి కి గురిచేస్తుంది. గత కొన్ని ఏళ్ల నుండి అన్ని వసతులతో కూడిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రైవేటు



భవనంలో నడుస్తున్న యాజమాన్యం వారు మరో రెండు సంవత్సరాల పాటు ఉచితంగా ఈ భవనాన్ని వాడుకోవాల్సిందిగా వారు సూచించినట్లు పలువురు తెలిపారు. అయినా గాని ఎలాంటి కనీస వసతులు లేని ప్రస్తుతం ఈ భవనంలోకి కార్యాలయం మారడంతో ఇక్కడికి వచ్చేవారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కనీస వసతులు కల్పించాలని, లేనియెడల పాత భవనానికి తరలించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు

# గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం



బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

:మండలంలోని రాఘవాపురం గ్రామంలో గల పాత గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు గురువారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,ఉప్పసర్పంచ్ సిలువేరు కవిత మహేష్, వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తోర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్, జక్కి నగేష్, రక్తని పూర్ణిమకుమార్,పొట్ట మంగమ్మ నరేందర్,గుంటిమీది విజయలక్ష్మీ రవిందర్ మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మేకల కుమార స్వామి, మాజీ ఉపసర్పంచ్ అంబటి చంద్రయ్య, బుయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాయరావుపేటలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

మండలంలోని రాయరావుపేట గ్రామంలోని ఇండ్లు లేని పేదలందరికీ సర్వే నెం. 178లో స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 178 లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇదే స్థలంలో ఇల్లు లేని పేదలతో గుడిసెలు వేశామని అట్టి గుడిసెలను అప్పటి తహసిల్దార్ పోలీసుల సహకారంతో తొలగించారని అన్నారు. అధికారుల చర్యలను నిరసిస్తూ తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించి అధికారులతో చర్చలు జరిపిన సందర్భంగా అప్పుడు ఆర్డిఓ కృష్ణారెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండో విడతలో తప్పకుండా ఆ గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేయిస్తామని అన్నారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆర్డిఓ చొరవ చూపి రాయరావుపేట గ్రామంలోని స్థలం లేని వారందరికీ స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు గాడి శ్రీనివాస్, పోరుబోతుల జంగయ్య, గాడి చిన్న శ్రీనివాస్, గడ్డమీది కృష్ణ, రొంపి కౌసల్య, ఎరుకల జయమ్మ, ఉప్పరి వెంకటరెడ్డి, సోను, ధనేశ్వరి, మకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ లబ్ధిదారులకు మజ్జిగ అందించడం హర్షించదగ్గ విషయం

## ఎమ్మార్వో శ్రీనివాస్ రావు

బొమ్మలరామారం ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

రేషన్ షాప్ వచ్చే లబ్ధిదారులకు మజ్జిగ అందించడం అర్శించదగ్గ విషయమని స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం లో డీలర్ భేతాల సంధ్యారాణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రేషన్ లబ్ధిదారులకు మజ్జిగను బొమ్మలరామారం తాసిల్దార్ శ్రీనివాసరావు ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలలకు సరిపడే ఉచిత బియ్యాన్ని అందజేయడంతో రేషన్ షాప్ ల దగ్గర లబ్ధిదారులు గంటల తరబడి వేసవికాలంలో వేచి ఉండవలసి వస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని



ఎండలో వేచి ఉంటున్న లబ్ధిదారులకు ఉపశమనం కోసం మంచి ఆలోచనతో రేషన్ డీలర్ మజ్జిగ అందజేయడం అభినందనీయమని మిగతా రేషన్ డీలర్లు కూడా బొమ్మలరామారం డీలర్ ను ఆదర్శంగా తీసుకొని ఎండలో వేచి ఉండే రేషన్ కార్డు లబ్ధిదారులకు తాగునీరు మజ్జిగ జావా లాంటివి అందజేసి మానవత దృక్పథం చాటుకోవాలని ఎమ్మార్వో కోరారు..... ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# బృందావన్ కాలువను ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

మోత్కూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మోత్కూర్ పట్టణ కేంద్రంలో ఇండ్ల మధ్యనే ఉన్న బృందావన్ కాలువను ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సమస్యలపై పోరు యాత్రలో భాగంగా బృందావన్ కాలవను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో ఇండ్ల మధ్యనే సుమారుగా అర కిలోమీటర్ పొడుగునా ఉన్న బృందావన కాలువలో చెత్తాచెదారం చేరి దుర్వాసనతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని మురికి నీరు చెరువులోకి చేరి చెరువు నీరు కూడా కలిసిత మవుతుందని అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి బృందావన కాలును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. కాలువ చుట్టూ గోడను నిర్మించి కంచెను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు, పట్టణ కార్యదర్శి రాములమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, గుండు లక్ష్మి,మెతుకు అంజయ్య, కందుకూరు నరసింహ, బొమ్మగాని చంద్రయ్య,ఎండి ఇబ్రహీం, అన్నం దాసు సావిత్ర,ఎండి షాహిరా పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యం

బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

వయోవృద్ధుల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వయోవృద్ధుల ఆశ్రమ సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. అంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి చట్టాలు ఉన్నాయని, వీటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు ఆదరించకపోతే వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. దాతల సహకారంతో వయోవృద్ధుల భవనం నిర్మించుకున్నామని సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రణామ్ డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. వృద్ధులకు ప్రతిరోజు అల్పాహారం, రాగిజావను అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం అందించాలని ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. జనవరిలో ప్రణామ్ డీ కేర్ సెంటర్ ఏర్పాటు చేశారని, 60 ఏళ్ల పైపడిన వయోవృద్ధులు వినియోగించుకుంటున్నారని తెలిపారు. వయోవృద్ధుల కోసం క్యారం, చెస్, టేబుల్ టెన్నిస్, టీవీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వయోవృద్ధుల ఆశ్రమ సంక్షేమ సంఘం భవనం నిర్మాణం పట్ల దాతలు అందించిన సహకారం, మిత్రులు అందించిన సహాయ సహకారాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కీసర (బొర్ర) లింగారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రం మనోహర్, తన్ని గోయిన ప్రసాద్, సభ్యులు గోలనుకొండ ధర్మయ్య, వ్యాస నరసింహారెడ్డి, సామ మల్లారెడ్డి, ధర్మ మధుసూదన్ రెడ్డి, ఓవల్ దాస్ శివయ్య, శ్రీ సాయి తేజ సిమెంట్ ట్రేడర్స్ పలుగుల శ్రీనివాస్, సోమ గోపాల్, డాక్టర్ రవీందర్, వీరేశం, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

## కొండముచ్చును తెచ్చాడు.. కోతుల బెడదనివారించాడు

**మాట నిలుపుకున్న కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్.**

**మిర్యాలగూడ. ఏప్రిల్ 9. ప్రభాతవార్త:.**



పుట్టపాక శ్రీనివాస్ యాదవ్.. వార్డు ప్రజలకు పరిచయం లేని వ్యక్తి. ప్రజల మనిషి గా ప్రజల్లోనే ఉంట వా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారిలో ఒకడిగా వార్డు ప్రజలకు సుపరిచితులైన కౌన్సిలర్ పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ అందరివాడి గా వార్డు ప్రజల ఆదరాభిమానాలు పొంది వారి అభిమానంతో వారికి సేవ చేసే అదృష్టాన్ని కౌన్సిలర్ రూపంలో అందించి 4వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ప్రధాన ప్రత్యర్థులపై విజయం సాధించి వార్డులోని అన్ని ఆవాస ప్రాంతాల సమస్యల పరిష్కారం కొరకు తనదైన శైలిలో కృషి చేస్తున్న శ్రీనివాసు అందరికీ ఆదర్శనీయుడు. వార్డు పరిధిలోని రాంనగర్ బంధంలో ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజలు కోతులబెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకుని వాటి ని వారణకు ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు తమ సొంత ఖర్చుతో కొండముచ్చును కొనుగోలు చేసి తానే స్వయంగా ఆ ప్రాంతంలోని వీధులలో తిరుగుతూ కోతుల బెడదను నివారించేందుకు వినూత్నంగా తమ సేవలు అందిస్తున్నారు. దీనిపై ప్రజల్లో హర్షాభిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలోని పలు ఆవాస ప్రాంతాలలో నెలకొన్న ప్రధాన సమస్యలైన డంపింగ్ యార్డ్ తరలింపు, మంచినీటి, విద్యుత్తు సమస్య, పారిశుద్ధ్యము, డ్రైనేజీ సిసి రోడ్లతోపాటు అన్ని మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ వార్డు ప్రజల రుణం తీర్చుకునేందుకు వారికి నిత్యం అందుబాటులో ఉంటూ అవినీతి రహిత పారదర్శక సేవలందిస్తానన్నారు. వార్డు ప్రజల సంక్షేమము,అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్, ఇతర పై స్థాయి ప్రజాప్రతినిధుల సహకారంతో నిధులు రాబట్టి ప్రజా భాగస్వామ్యంతో పట్టణంలోనే ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతామన్నారు.

---

## డంపింగ్ యార్డ్ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



మిర్యాల గూడ పట్టణంలోని బాదలాపురం బంధం వద్ద నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్‌ను గురువారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ పరిశీలించారు. మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లతో కలిసి వచ్చిన చైర్మన్ డంపింగ్ యార్డ్ నిర్వహణ తడి, పొడి చెత్త వేరు చేయుట సహా వ్యర్థాల శుద్ధి చేసే పద్ధతులను తనిఖీ చేశారు. సమీప కాలనీ వాసులకు అసౌకర్యం కలగకుండా వ్యర్థాల నిర్వహణపై పలు సూచనలు చేసిన ఆమె పట్టణ పరిధిలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపర్చాలని ఉద్యోగ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ వెంకన్న, శ్వేతా రెడ్డి తదితరులు ఉన్నారు

---

## మద్దతు ధరను సద్వినియోగం చేసుకోండి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9. ప్రభాతవార్త:.**

ప్రస్తుత వేసంగి ధాన్యం కొనుగోళ్లలో భాగంగా ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక కొనుగోళ్లు చేపట్టాలని తహశీ ల్దార్ పి. శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలో బి. అన్నారం గ్రామంలో స్థానిక పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సారెడ్డి అరుణ శ్రీనివాస్ రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టార్ బి. కృష్ణా నాయక్ ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ దర్శకాలమేరకు నిర్వాహకులు ధా న్యం కొనుగోలు చేపట్టాలని అందుకు రైతులు సహకరించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. సీరియల్ ప్రకారం కాంటాలు వేయించి సకాలంలో ఎగుమతులు చేపట్టి దిగుమతులు జరిగేలా చూడాలని సరైన తూకంతో



కాంటాలు వేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించుకొని టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ చైర్మన్ అంబటి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ బచ్చలకూరి రామయ్య, సీఈవో ప డిగపాటి వెంకట్ రెడ్డి, ఏఈఓ షఫీ, గ్రామ పాలనాధికారి కోరే సైదులు, రైతులు మధుసూదన్ రెడ్డి, సురేష్, భార్గవ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అప్పారావు, రత్నాకర్ రెడ్డి, బిక్షమాచారి, స్వామి నాయక్ సిబ్బంది నరేష్ రెడ్డి, ఎల్లయ్య తదితరులున్నారు.

---

## రైతులు మద్దతు ధరను పొందాలి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోగంధ్ర వాని



గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో, ధన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని, పిఏసీఏస్ సీఓ రవీందర్ రావు తో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ కళావతి, మాజీ సర్పంచ్ చింత కుంట్ల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఏస్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్ర శ్రీనివాస్ రెడ్డి పిఏసీఏస్ సిబ్బంది,రైతులు తదితరులున్నారు.

---

## హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలి

**మిర్యాలగూడ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ఎఫ్సిఐ హమాలీ వర్కర్స్ యూనియన్ నాన్ డీపిఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో పాల్గొని మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియూసి కృషి చేస్తుందని చెప్పారు.హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కార్మికులకు అండగా ఐఎన్టియూసి ఉండి పోరాడుతుందని తెలిపారు.అనంతరం ఐఎన్టియూసి హమాలీ వర్కర్స్ యూనియన్ ఎఫ్సిఐ నాన్ డీపిఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని



ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జి.విజయ్, ఉపాధ్యక్షులుగా డి. రాందాస్,ప్రధాన కార్యదర్శిగా ఎం.పాండు, కోశాధికారిగా ఎం.బాలోజీ,కార్యదర్శిగా సైదులు, సహాయ కార్యదర్శిగా రమేష్, ప్రచార కార్యదర్శిగా నాగులను ఎన్నుకోగా గౌరవ సలహాదారుడిగా అంబటి సోమయ్య, ముఖ్య సలహాదారుగా సజ్జల రవీందర్ రెడ్డి,సలహాదారుగా పరికే వెంకటేశ్వర్లు,సునీత భీమ్లా నాయక్ లు వ్యవహరించనున్నారు.

---

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మాడుగులపల్లి, ఏప్రిల్ ప్రభాతవార్త**



సీత్యా తండాలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రారంభించిన సర్పంచ్ రాయపు ఉమరాని వెంకన్న,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ధాన్యం సరిపడ తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, అధికారులు,గొనె సంచులను,లారీలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సూచించారు.కార్యక్రమం లో (పిఏసీఏస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ రవీందర్ రావు, తదితరులున్నారు

---

## చలి వేంద్రం ప్రారంభించిన సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ మాట్లాడుతూ పౌర సేవల కోసం నిత్యం వందలాదిగా వచ్చే ప్రజల దాహర్తి ని తీర్చేలా రెవిన్యూ ఉద్యోగులు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఉద్యోగ సిబ్బంది విధుల్లో సేవా దృక్పథం పెంపొందించుకొని సత్వర సేవలు అందించి



ప్రజాభిమానం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెసా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు బీ.హేమలత,డిటి చాంద్ పాష, సీనియర్ అసిస్టెంట్ జమాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట

**వేములపల్లి,ఏప్రిల్ 9 ప్రభాత వార్త**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలికట్టే భరత్ కుమార్ అన్నారు. గురువారం వేములపల్లి మండలం సల్కు నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని తీసుకుని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. సహకార సంఘం సిబ్బంది అమాలి కార్మికులు రైతులను ఇబ్బంది పెట్టకుండా సమన్వయంతో ముందుకు సాగాలనిఆయనసూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచా యతీ ఉపసర్పంచ్ గంట స్వాతి నర్సయ్య, వార్డు సభ్యులు లకుడు, సందీప్, జగన్, సతీష్, తాజా మాజీ సహకార సంఘం డైరెక్టర్ బిక్షం, గ్రామ పురప్రముఖులు పేరాల రామలింగారావు, కంకణాల సైదిరెడ్డి, సబ్బు లింగారెడ్డి, సంధినేని శ్రీనివాస రావు, చలపతి రావు, జానకి రెడ్డి, వెంకట్ రెడ్డి సహకార సంఘం సిబ్బంది ముక్క వెంకన్న,కొండ సాయి,పసుల రైతులు హమాలీ లు తదిత రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతిని విజయవంతం చేయండి

**నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాత వార్త**

ఈనెల 14 న నేరేడుచర్ల లో నిర్వహించే బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్ కోరారు, ఆయన గురువారం అంబేద్కర్ జయంతి సభ గోడపత్రికలను నేరేడుచర్లలో



ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం నుంచి గుర్రపు బగ్గిపై అంబేద్కర్ వేషధారణతో ఉన్న కళాకారుడి తో వందలాది వాహనాలతో కోలాట దళాలు డబ్బులు దళాలు ఎన్సిసి విద్యార్థుల ప్రదర్శన సన్నాయి మేళాలు విచిత్ర వేషధారణలతో భారీ ర్యాలీ అనంతరం రామ్ రెడ్డి హాస్పిటల్ పక్కన ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులుమాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటి సి మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రసంగిస్తారని నేరేడుచర్ల పాల కవీడు గరిడేపల్లి మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సేవా సంస్థలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ వ్యాపార సంఘాలు విద్యార్థి యువజన మహిళా సంఘాల సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పెరుమాళ్ళ సతీష్ కల్లూరు మాజీ సర్పంచి పల్లె పంగ నాగరాజు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆవిరేండ్ల నాగేందర్ రామ్ సైదులు తక్కెళ్ళ నాగార్జున కొమర్రాజు వెంకట్ సురేష్ బాబు నందిపాటి నరహరి నవీన్ పాల్గొన్నారు

## విద్యార్థులకు సర్టిఫికెట్ కవర్లు అందజేత

**నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని స్పందన జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్ కవర్లను అందజేశారు, ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లా



డుతూ పరీక్షల అనంతరం వచ్చేసర్టిఫికెట్లనుభద్రపరచుకోవడానికి ఇవి ఎంతగానోఉపయోగపడతాయని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ విధంగా చేయడానికి ముందుకు వచ్చినస్పందనకళాశాలయాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు ఆయ కార్యక్రమాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఎల్ శ్రీనివాసరావు కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అధ్యాపకులు ఇండ్ల శ్రీధర్, ప్రభాకర్, కొప్పుల సైదిరెడ్డి, లింగారెడ్డి గురుమూర్తి, సింధు, సతీష్ నాగ ప్రసాదు, నగేష్, శ్రీనివాస చారి,గురు మూర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువు ఏప్రియల్9 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతి స్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో 8వ పోషణ పక్షం సంబరాలు

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని 9 వ అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్షం సంబరాలు గురువారం స్థానిక తల్లులు



బాలింతలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ ఎస్ సోమ మ్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది మార్చి నెలలో పోషణ పక్షం జరుపుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఎనిమి దవ పోషణ పక్షంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రసవించిన గంటలోపు తల్లి ముర్రుపాలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని అవి చిన్నారికి ఎంతో బలాన్ని శక్తిని ఇస్తా యని తెలిపారు.అలాగే చిన్నారులకు తల్లులు పాలిచ్చేటప్పుడు తీసుకో వాల్సిన జాగ్రత్తలు వివ రించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు గర్భిణీ బాలింతలు పిల్లలు పాల్గొన్నారు..

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు సమ్మెలో భాగంగా రెండవ రోజు గురువారం హుజూర్ నగర్ విద్యుత్ డివిజన్ కార్యాల యం ముందు డివిజన్ లోని కార్మికులందరూ సమ్మెలో



పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ ఆర్టిజన్ కార్మి కులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్లో వచ్చిన తర్వాత కార్మికులను పర్మినెంట్ చేస్తామని అప్పటి విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా ప్రకటిం చారని కానీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఏపీ ఎస్సీబీ రూల్స్ అమలు చేయడంతో పాటు, విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ చేయడం మీటర్ రీడర్స్ కు సిబ్బం దికి సమాన పనికి సమాన వేతము ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో కన్వీనర్,డివిజన్ ప్రెసిడెంట్ వెంకట నరసింహాచార్యులు డివిజన్ కో చైర్మన్ విడుదల శ్రీనివాస రావు తిరుపతిరావు, సైదులు జితేందర్ రెడ్డి, ప్రసాద్,శివ శేఖర్ రెడ్డి, ఇతర ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం లచారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ రెడ్డి

**నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్ల కు చెందిన రెడ్డి మల్ల వెంకటరమణారెడ్డి ఎన్నికయ్యారు, వెంకటరమణారెడ్డి సుమారు 15 సంవత్సరాలుగా న్యాయవాది గ సేవలందిస్తూ నేరడుచర్ల ,గరిడేపల్లి ,పాలకవిడు పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు, నేడు హుజూర్ నగర్ లో జరిగిన భార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు, ఆయన ఎన్నిక పట్ల నేరేడుచర్ల పట్టణ మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు

## పశు సంపద పరిరక్షణకు వ్యాక్సిన్లు వెయించాలి .....

### సర్పంచ్ చలసాని మంజుల శ్రీనివాసరావు

**నేరేడుచర్ల ఏప్రియల్ 9 ప్రభాతవార్త**

పశుసంపద పరిరక్షణకు వ్యాక్సిన్ లు తప్పనిసరిగా వేయించాలని కల్లూరు గ్రామ సర్పంచ్ చలసాని మంజుల శ్రీనివాసరావు అన్నారు గురువారం కల్లూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన



ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు గణాభివృద్ధికై వివిధ వ్యాక్సిన్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నందున పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . పశువైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని 214 ఆవులు, గేదెలు మరియు వాటి దూడలకు ఉచితంగా టీకాలుఅందించారు.ఈకార్యక్రమంలో పశు వైద్యాధికారి జె. నరేష్, ఎల్ఎస్ఏ హుస్సేన్ గోపాలమిత్రులు రామయ్య, సైదులు, భుజంగరావు, సాయి కృష్ణ, జి. భాస్కర్, స్వప్న ఉప సర్పంచ్ ఉప్పెల్లి మహేష్ బాబు, రైతులు కొడాలి భాస్కర్ రావు, కొనిజేటి ప్రభాకర్ రావు, కొడాలి రమేష్, బుడిగె ధనుంజయ్, పల్లెపంగు వెంకటమ్మ, దాసరి సీతారాములు, మేకపోతుల పిచ్చయ్య, నాగరాజు, గుడుగుంట్ల వెంకటయ్య రాపోలు దేవదానం, అనతుల వెంకటేశ్వర్లు, గుడుగుంట్ల బిక్షం పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నారపరాజు శ్రీనివాసరావు గెలుపు

**హుజూర్ నగర్ క్రైమ్ ,ఏప్రిల్ 9 ,ప్రభాతవార్త**

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహిoచారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నారపరాజు శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులు గా జక్కుల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్ వి రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కోలా రమాదేవి, గ్రంథాలయ కార్యద ర్శిగా ధూళిపాల శ్రీనివాసరావు, కోశాధికారిగా గొట్టే ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా చిట్టి పోతుల రమేష్, జక్కుల నవీన్, బుడిగె నరేష్, షేక్ నాగపాషలు విజయం సాధించారు.అధ్యక్షులుగా గెలిచిన నారపరాజు శ్రీనివాసరావు ను న్యాయవాదులతో పాటుగా పట్టణ ప్రముఖులు కోర్టు ప్రాంగణంలో పూలమాలలు, శాలువాలు, బొకే లతో ఘనంగా సన్మానించారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్...



రాజాపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరి అయిన సిసి రోడ్ల నిర్మాణం పనులను సర్పంచి రూప బాల నరసయ్య గౌడ్ ప్రారంభించారు. చల్లూరు గ్రామాభివృద్ధికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సీసీ రోడ్లు మంజూరి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . సిసి రోడ్డు నిర్మాణము గ్రామ సర్పంచ్ .. భీమాగాని రూప బాల్ నరసయ్య.. చేతుల మీదుగా ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొంత సుధాకర్,, వార్డ్ మెంబర్లు బైకని కావ్య కనకయ్య, సొల్లేటి కవిత స్వామి, .మహేశ్వరం మాధురి సుధాకర్, బడే రాజు, గంగు రాజిరెడ్డి, గ్రామ పెద్దలు గ్రామస్తులు బడే ఎల్లయ్య, మునిగడప కనకయ్య, చేట్కూరి గౌరయ్య, అర్కల బుచ్చిరెడ్డి, బడే నరసయ్య, బడే లక్ష్మయ్య, కోట కిష్టయ్య, గ్యార రాములు, శాగ నవీన్, మునిగడప శ్రీకాంత్, గ్యార రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిక్షణకు హాజరుకాని వార్డు సభ్యులు..

... రాజాపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో రెండవ బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణకు గురువారం ఎవరు కూడా హాజరు కాకపోవడం విశేషం. మొత్తం 17 మంది వివిధ గ్రామాల వార్డు సభ్యులు రెండవ బ్యాచ్ లో నాలుగవ రోజు హాజరు కావాల్సి ఉండగా 11:30 గంటల వరకు కూడా ఎవరు శిక్షణ మందిరంకు చేదుకోలేదు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభం కావలసిన వార్డు సభ్యుల శిక్షణ మందిరం కు నలుగురు పిఓటిలు జమ్లా నాయక్, మెండు సంతోష్ రెడ్డి, చక్రధర్, రేకులపల్లి భాస్కర్ రెడ్డి, లో ఎదురుచూస్తూ వార్డు సభ్యులకు, సర్పంచులకు ఫోన్ చేసి శిక్షణ తరగతులకు హాజరు కావాలని వేడుకున్నారు. దీంతో రెండు గంటల తర్వాత 11:30 నిమిషాలకు 20 మంది వార్డు సభ్యులు తప్పని పరిస్థితుల్లో హాజరయ్యారు. వారికి టీఓటిలు శిక్షణ ఇచ్చారు. శుక్రవారం 5వ రోజు ముగింపు రోజు కావడంతో తప్పకుండా అందరూ వార్డు సభ్యులు రావాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సుల్తాన్ చాంద్ ట్రస్ట్ విరాళం



ఆలేరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి ప్రముఖ ప్రచురణ సంస్థ సుల్తాన్ చాంద్ ట్రస్ట్ ముందుకు వచ్చి సహాయం అందించింది. కళాశాల గ్రంథాలయ శాఖ చొరవతో రూ. 2,67,271 విలువైన పుస్తకాలను విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజారామ్ మాట్లాడుతూ, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన రిఫరెన్స్ పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే మొత్తం 1,380 పుస్తకాలను ఎంపిక చేసి గ్రంథాలయానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన గ్రంథాలయ అధికారి డా. జ్యోతి ని అభినందించారు. విద్యార్థులు తమ విజ్ఞానాన్ని విస్తరించుకోవడంలో పుస్తకాల ప్రాముఖ్యత ఎంతో ఉందని పేర్కొంటూ, ఈ సహాయం ద్వారా విద్యార్థులకు మరింత ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సుల్తాన్ చాంద్ ట్రస్ట్‌కు ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



రాజాపేట ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం పారుపల్లి గ్రామం లో వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ మోత్కూపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ లను అందరూసద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఇటువంటి కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందని పేర్కొన్నారు ఇందులో బిపి,, షుగర్,క్యాన్సర్,టీబీ వారికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలవైద్యధికారి డాక్టర్ మోసెస్ రాజ్, హెల్త్ ఆఫీసర్ భీకు నాయక్,సూపెరవైసర్ విజయలక్ష్మి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావఖన డాక్టర్ చైతన్య,హెల్త్ అసిస్టెంట్లు ఉపేందర్, మాధవి మాజీ సర్పంచ్ జుకంటి బక్కులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు వినతి



. రాజాపేట ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాజపేట మండల భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. యాదగిరిగుట్ట నుండి రాజాపేట రూట్ బస్సులను పూర్తి స్థాయిలో నడుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, రేణిగుంట మాజీ ఉపసర్పంచి బూర్గు శేఖర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీకి ఆర్థిక సాయం చేసిన సర్పంచ్.



రాజాపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాజపేట సర్పంచ్ కోయ మధు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. గురువారం హైరిస్క్ గర్భిణి కి ఆర్థిక సాయం అందించడంతోపాటు డెలివరీ వరకు ఖర్చుల బాధ్యత భరించనున్నట్లు హామీ ఇచ్చారు. రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వి హెచ్ ఎస్ ఎన్ సి కమిటీ సమావేశము గ్రామ సర్పంచ్ కోయ మధు అధ్యక్షతన జరిగింది. ముఖ్యంగా99 రోజుల ప్రజాపాలనలో భాగంగా శానిటేషన్ వడదెబ్బ అనీమియా ముక్తి భారత్ హెచ్ఐవి, హెచ్ పి వి వ్యాక్సిన్ ల పైన కమిటీలో చర్చ జరిగింది. ఇందులో భాగంగా నిరుపేద గర్భిణీ అయిన రామోజు స్వప్న హై రిస్క్ గర్భిణీగా గుర్తించి వైద్య ఖర్చుల నిమిత్తం 2500 రూపాయలను గ్రామ సర్పంచ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఒక్క సహాయంతోనే కాకుండా గర్భిణీ స్త్రీ డెలివరీ అయ్యేంతవరకు పూర్తి బాధ్యత తీసుకుంటూ ఏ విధమైన సహాయం కానీ తప్పకుండా అందజేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ సహాయానికి ముందుకు వచ్చి సహకరించిన గ్రామ సర్పంచి కి కమిటీ సభ్యులందరూ ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందించారు సమావేశంలో ఆరోగ్య కార్యకర్త పప్పుల అనిత రిటైర్ హెడ్మాస్టర్ నిమిల బాలకిషన్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ పార్వతి ఆశా కార్యకర్తలు కృష్ణ లీల లక్ష్మీ ప్రసన్న సంఘ బంధం అధ్యక్షురాలు గొల్లపల్లి లావణ్య కారోబార్ హేమలత వాటర్ మాన్, కమిటీ సభ్యులు గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.




## పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలి



ఆలేరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

ఆలేరు పట్టణంలోని కృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించాలని డైరెక్టర్ జల్లి నరసింహులు డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన పాల ఉత్పత్తిదారుల ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రోజుకు సుమారు లక్షా 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్న మదర్ డైరీ సంస్థ పాల బిల్లుల చెల్లింపులో తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. సాధారణంగా ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లించాల్సిన పాల బిల్లులు ఐదు నెలలు గడిచినా ఇవ్వకపోవడంతో రైతు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు. పశువులకు దాణా కొనుగోలు చేయడం, గడ్డి కొరత వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. మదర్ డైరీ బిల్లులు చెల్లించకపోవడంతో కొంతమంది రైతులు తమ పాడి పశువులను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే మదర్ డైరీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మొరిగాడి అశోక్, మొరిగాడి దేవేందర్, జూగంటి శంకర్, పాకాల విఙ్ఞేశ్వర, ఎదగల పాపయ్య, చిమ్మి రవి, సీస రేణుక, చంద్రయ్య, అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ సంతోష్‌కు సత్కారం



రాజాపేట ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాజపేట కేంద్రానికి చెందిన తొలి మలి ఉద్యమకారుడు పుల్లంగారి సిద్దయ్య మనవడు విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ ఓరు గం టి సంతోష్ కుమార్ ను జనగామ మండలం చౌడారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కారం జరిగింది. సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ముగింపు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిట్టపల్లి ఉప్పల య్య ఆధ్వర్యంలో జరగగా రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్ర మం మూడు నెలల పాటు సంతోష్ కుమార్ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ఆపదనుండి తమకు తాము రక్షించుకునే మెలకువలను నేర్పించడంతోపాటు, పంచులు కిక్కులు , కటాస్ బ్లాక్ ఇతర అంశాలపై శిక్షణ అందించారు. కరాటే మాస్టర్ సం తోష్ కుమార్ ను విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సత్కరించారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

రాజాపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బూరుగు పోశెట్టి తాటిచెట్టి పై నుండి పడి మృతి చెందారు . ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడిన పోశెట్టికి తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన గీత కార్మికుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల శాఖ అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ కోరారు.

## ఏకగ్రీవంగా ఆరోగ్యలక్ష్మి కమిటీ ఏర్పాటు

. తిరుమలగిరి ఏప్రిల్ 9 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ నగర్ 13వ వార్డు లో గల అంగన్వాడి అండ్ పూర్వ ప్రాథమిక పాఠశాల ఫోర్త్ సెంటర్లో గురువారం నాడు ఆరోగ్యలక్ష్మి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి నరోత్తమ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కమిటీ చైర్మన్ తో పాటు 11 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు బరువులను పరిశీలించి వారు ఎదుగుదలను గ్రోత్ మానిటరింగ్ నమోదు చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు మరియు చిన్నారులకు ప్రభుత్వము అందిస్తున్న పౌష్టిక ఆహారం గుడ్లు మరియు బాలామృతం ప్యాకెట్లను కౌన్సిలర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి నరోత్తమ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తులకు పౌష్టికాహారమే పునాది అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వము అందిస్తున్న పోషక విలువలలో కూడిన



ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపినారు. కొత్తగా ఎన్నికైన ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు కేంద్రం నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కందుకూరి గీతా బాబు,అంగన్వాడి టీచర్ కందుకూరి జ్యోతి మరియు స్కూల్ టీచర్ ఆయా విభాగాల సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## రైతు ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

ఎమ్మెల్యే మందుల సామేల్ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



తుంగతుర్తి. ఏప్రిల్ 9.ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తోటే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు అన్నారు గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో మల్లన్న గుట్ట వద్ద 15 కోట్లతో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థంతో నిర్మించనున్న గోదాములకు ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తో కలిసి ఎమ్మెల్యే సామెల్ శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసమే గోదాములు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని అవలంబిస్తూ పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు.రైతులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా రైతు సంక్షేమాన్ని బలోపేతం చేస్తోందన్నారు.విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపడుతోందనీ తెలిపారు.ప్రజలే మా ప్రభుత్వానికి బలం అని వారి సంక్షేమం, అభివృద్ధే మా లక్ష్యం అన్నారు.ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,తహసిల్దార్ దయానందం,ఎంపీడీవో శేష్ కుమార్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రామ సర్పంచ్ సోలిపురం అశ్విని, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు యోగానంద చారి, రేగటి రవి,గిడ్డంగుల సంస్థ డి.ఈ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు,వెలుగుపల్లి గ్రామ కార్యదర్శి రఘు,కాంగ్రెస్ పార్టీ యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మేలు జరిగే విధంగా చూడాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తదుపరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చుని, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు, వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్పలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు, సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేశామని, 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఏర్పాటు చేశామని , జిల్లాస్థాయిలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్



జిల్లాస్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆలస్యం లేకుండా 2-3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు, శ్రీధర్, జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్, అధికారులు పిఎసిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ ధాన్యంకొనుగోలులో రైతులను ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి.

అదనపు కలెక్టర్ కె.సీతారామరావు అన్నారు.

సూర్యాపేట ఏప్రిల్ 09: గురువారం

చివ్వేంల మండలంలోని రాంకోటి తండా, సూర్యాపేట మండలంలోని రాయినిగూడెంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం నేపథ్యంలో ఎండలు ఎక్కువగా ఉన్న క్రమంలో ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు, తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఓపిఎంఎస్లో నమోదు చేసి ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకొని కేంద్రాల వద్ద మౌలిక వసతులను కల్పించాలన్నారు. తేమ శాతం కొలిచే పరికరాలు, బరువు చూసే యంత్రాలను సక్రమంగా పని చేసేలా చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టరు వెంట చివేంల తహసిల్దార్ చంద్రశేఖర్, సూర్యాపేట తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## పత్రికా విలేఖరులకు కార్పొరేట్ వైద్యం అందించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 09 (ప్రభాతవార్త):

రాష్ట్రంలోని పత్రికా విలేఖరులకు ప్రభుత్వం కార్పొరేట్ వైద్యం అందించాలని సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కోరారు. నవతెలంగాణ జాజిరెడ్డిగూడెం మండల విలేఖరి మచ్చ నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గురువారం కాసర్ల పహాడ్ గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన వైద్య చికిత్సపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మచ్చ నర్సయ్య జర్నలిజం రంగంలో సేవలందించడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఆయన ఆరోగ్యానికి సీపీఎం పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందించడంతో పాటు 100 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, శిగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి

జిరెడ్డిగూడెం, ఏప్రిల్ 09 (ప్రభాతవార్త):



జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న తెలిపారు. గురువారం మండలంలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలో లొద్దికుంట నుంచి మన్నెం చెరువు వరకు వరద కాలువ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడమే కాకుండా, మౌలిక వసతుల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముఢావత్ తనేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, మేట్లు మమత, ఉషారాణి, స్వాతి, నరేష్, సైదులు, సుమలత, యామిని, కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మోతె, ఏప్రిల్ 9 ప్రభాత వార్త.

.మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఎల్లంకి రంగమ్మ తన కుమారుడు ఎల్లంకి శ్రీకాంత్ జ్ఞాపకార్థం ప్లేట్లను సర్పంచ్ కోల లింగయ్య ,కార్యదర్శి నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ప్లేట్లు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, గ్రామస్థులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట



**వేములపల్లి,ఏప్రిల్ 9 ప్రభాత వార్త**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలికట్టె భరత్ కుమార్ అన్నారు. గురువారం వేములపల్లి మండలం సల్కు నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని తీసుకుని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. సహకార సంఘం సిబ్బంది అమాలి కార్మికులు రైతులను ఇబ్బంది పెట్టకుండా సమన్వయంతో ముందుకు సాగాలనిఆయనసూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచా యతీ ఉపసర్పంచ్ గంట స్వాతి నర్సయ్య, వార్డు సభ్యులు లకుడు, సందీప్, జగన్, సతీష్, తాజా మాజీ సహకార సంఘం డైరెక్టర్ బిక్షం, గ్రామ పురప్రముఖులు పేరాల రామలింగారావు, కంకణాల సైదిరెడ్డి, సబ్బు లింగారెడ్డి, సంధినేని శ్రీనివాస రావు, చలపతి రావు, జానకి రెడ్డి, వెంకట్ రెడ్డి సహకార సంఘం సిబ్బంది ముక్క వెంకన్న,కొండ సాయి,పసుల రైతులు హమాలీ లు తదిత రులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై లైంగిక దాడి

.. ఫోక్సో కేసు నమోదు

**మిర్యాలగూడ: ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
మైనర్ బాలికపై యువకుడు లైంగిక దాడి చేసిన సంఘటన గురువారం మిర్యాలగూడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.... ఏపీ లోని శ్రీశైలానికి చెందిన ఓ మహిళ తన తొమ్మిదేళ్ల కూతురితో కలిసి పట్టణంలోని శాంతినగర్లో నివాసం ఉంటుంది. జీవనోపాధి కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తుంది. ఈ క్రమంలో అదేకాలనీకి చెందిన నవీన్ (26) యువకుడితో పరిచయం ఏర్పడగా వారితో సన్నిహితంగా ఉంటున్నాడు. మహిళతో ఏర్పడ్డ పరిచయాన్ని ఆసరా చేసుకొని నవీన్ తరచూ ఇంటికి వచ్చి వెళ్తుండేవాడు. కాగా మార్చి 30న తల్లి ఆసుపత్రికి విధులకు వెళ్లగా ఇంటికి వచ్చిన నవీన్ ఒంటరిగా ఉన్న బాలికతో అసభ్యంగా ప్రవర్తించి లైంగిక దాడి చేశాడు. ఈ విషయాన్ని బయటకు చెబితే చంపేస్తానంటూ బాలికను బెదిరించగా, భయపడ్డ బాలిక తల్లికి చెప్పకుండా కొద్ది రోజులుగా ఇంట్లో భయంగా ఉంటుంది. దీంతో తల్లి దగ్గరికి తీసి అడగ్గా పది రోజుల క్రితం నవీన్ తనపై జరిపిన దాడిని ఏడుస్తూ చెప్పింది. జరిగిన విషయాన్ని తల్లి గురువారం బాలల సంరక్షణ కేంద్రంలో ఫిర్యాదు చేయగా వారు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రాజశేఖర్ రాజు టూటౌన్ సీఐ సోమనర్సయ్యని విచారణ కి ఆదేశించారు. సమగ్రంగా విచారణ అనంతరం నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు నిందితుణ్ణి అరెస్ట్ చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

## 5 క్వింటల్ల పీ డీ ఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
అక్రమంగా తరలిస్తున్న 5 క్వింటల్ల పి డీ ఎస్ బియ్యాన్ని గురువారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వన్టౌన్ సిఐ నాగభూషణరావు తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం.....గుండెబోయిన సింహాద్రి, ముడి నాగయ్యలు రేషన్ బియ్యం లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొని ఎక్కువ ధరకు అమ్మేందుకు ఆటో లో తరలిస్తున్నారు. విషయం తెలిసి దాడులు చేయగా పి డీ ఎస్ బియ్యం గా తేలగా ఆటో తో సహా బియ్యం సీజ్ చేసి నిందితుల పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.



## అండర్ పాస్ బ్రిడ్జి లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి వినతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్తచౌటుప్పల్**
పట్టణంలో జాతీయ రహదారి 65 విస్తీర్ణంలో భాగంగా చేపట్టిన రోడ్డు నిర్మాణం సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద అండర్ పాసింగ్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు ఆధ్వర్యంలో వార్డు ప్రజలు గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మోనిక రమేష్ గౌడ్, వార్డు ప్రజలు గంట్ల బుచ్చిరెడ్డి చెల్లమ్మ, తూర్పాటి నరసింహ, తూర్పాటి శంకర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదని గోపాల్, ముత్యాల గణేష్, షేక్ యూసుఫ్, మాదాని రాధ, అంబటి మహేష్, ముత్యాల మహాలక్ష్మి, సుర్కంటి వైష్ణవి, ఎడ్ల సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ లోని లింగోజిగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారి 65 రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా



కౌన్సిలర్ లావణ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ లింగోజిగూడెం హైవే రోడ్డును దాటే సమయంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు సుమారు 25 నుండి 30 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు తీవ్ర గాయాలకు గురయ్యారని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదాలలో గ్రామానికి చెందిన పలువురు బాధితులుగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే బ్రతుకుతెరువు కోసం ఇక్కడకు వచ్చిన బీహార్, ఒడిశా తదితర ప్రాంతాలకు చెందిన పలువురు కూడా ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. ఈ ప్రమాదాల కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా లింగోజిగూడెం హైవేపై అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం తప్పనిసరిగా ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేలను కలిసి వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్, పర్నె శివారెడ్డి తదితరులు ఉన్నారు

## రైతుల ప్రయోజనాల కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అడ్డగూడూరు, ఏప్రిల్ 9 (ప్రభాత వార్త):**
రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని చౌల్లరామారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణా విషయంలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, ఓఆర్ఎస్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్



కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, చౌల్లరామారం సర్పంచ్ మందుల రేణుక కిరణ్, డిఆర్డిఏ పీడీ నాగిరెడ్డి, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగ చారి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, తోట కృష్ణారెడ్డి, పూలపల్లి సోమిరెడ్డి, సీసీలు యాదయ్య, ప్రసాద్, వీవోఏలు, ఏఈవోలు, జిపివోలు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై డీఆర్డీవో తనిఖీ

**అడ్డగూడూరు, ఏప్రిల్ 09 ప్రభాత వార్త:**
మండల పరిధిలోని బొడ్డుగూడెంలో ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ఆయన



మాట్లాడారు.ఎన్ఎంఎంఎస్ ఆన్లైన్ హాజరు సక్రమంగా జరుగుతుందో లేదో తెలుసుకున్నారు.కూలీలు ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు పనికి హాజరవుతూ, కనీసం నాలుగు గంటల పాటు కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. కూలీలకు 300 రూపాయలకు పైగా కూలి పడేలా పనులు నిర్వహించాలన్నారు. విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కూలీలను సమన్వయం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పలయ్యను డీఆర్డీవో అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఏపీఓ రవీందర్, టీఏలు అశోక్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పలయ్యతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కోటమర్తిలో బడిబాట కార్యక్రమంప్రభుత్వ

**అడ్డగూడూరు, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**
మండలంలోని కోటమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి ఈడు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్స హించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. రాజ్యవర్ధన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ చిత్తలూరి సరిత వెంకన్న, ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు గిరిబాబు, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రవీందర్, విజయలక్ష్మి, సైదులు, రాందాస్, ఆరుణ, దాస్లి, మమతతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల విద్యా పటిష్టతకు వచ్చే విద్యా సంవత్సరం నుంచే తెలంగాణ విద్యా కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక



సమన్వయకర్త ఎర్ర శివరాజ్ కోరారు. గురువారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులతో, విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పాఠశాల విద్యా ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని,పాలకుల నిర్లక్ష్యం, బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష కారణంగా ప్రాథమిక , ఉన్నత విద్యా ప్రమాణాలు భ్రష్టు పట్టి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్రంలో పర్యటించి, ప్రభుత్వ / ప్రైవేటు పాఠశాలలు సందర్శించి తయారు చేసిన సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు జంపాల అంజయ్య, ఆవుల వినోద్ కుమార్, ఒగ్గు క్రిస్టోఫర్, కొడారి వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు

## కోర్టు తరలింపు నిలిపివేయాలని న్యాయవాదుల నిరసన

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
భువనగిరి జిల్లా కోర్ట్ ను రామన్న పేట కు తరలింపు నిలిపివేయాలని న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ గ మాట్లాడు నిబంధనలకు విరుదంగా కోర్ట్ తరలించడం చట్ట విరుద్ధం అని, కనీస సౌకర్యాలు లేని రామన్న పేట కు కోర్ట్ తరలిస్తే ప్రజలు అనేక ఇబ్బందులకు గురవతారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తరలింపు విషయం లో హైకోర్టు కి వెళ్లి న్యాయమూర్తులను కలిసి సమస్యలు వివరించామని తెలిపారు. కోర్ట్ తరలింపు నిలిపి వేసే వరకు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మేడబోయిన యాదగిరి, శారదా, ఉడుతల సురేష్, పడాల శ్రీనివాస్ పటేల్, పత్తి పాటి ప్రసాద్ రావు, బార్ సభ్యులు, సీనియర్ న్యాయ వాదులు పాల్గున్నారు.

## నోష్ ల్యాబ్ ఫార్మా పరిశ్రమలోని రియాక్టర్‌లో మంటలు

# ఇద్దరికి తీవ్రగాయాలు, ఆసుపత్రికి తరలింపు

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**

రసాయన పరిశ్రమలో రియాక్టర్ లో మంటలు రావడంతో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో గురువారం జరిగిన ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో ఉన్న నోష్ ఫార్మా పరిశ్రమలో సాయంత్రం 5 గంటల సమయంలో బ్లాక్ 2లో రియాక్టర్ వద్ద క్వెటియాపైన్ ఫ్యూమరేట్ ఉత్పత్తి జరుగుతున్న క్రమంలో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బ్లాక్ మొత్తం మంటలు అంటుకుంటున్న సమయంలో అక్కడే పనిచేస్తున్న ఇద్దరు కార్మికులకు మంటలు అంటుకున్నాయి. బ్లాక్ మొత్తం మంటలతో పాటుగా పొగలు కమ్మేయడంతో ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో




కార్మికులు అక్కడే ఉండిపోయారు. దీంతో అదే బ్లాక్ లో పనిచేస్తున్న చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంకు చెందిన ముషం లక్ష్మణ్ కుమార్(45), ఖమ్మం జిల్లా ముదిగొండకి చెందిన మిరికంటి వెంకటేశ్వర్లు(36) అనే కార్మికులకు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడినట్లుగా తెలిసింది కాసేపటికి అక్కడే పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది నీళ్లు, ఫోమ్ చల్లి మంటలు అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తీవ్రంగా గాయపడిన కార్మికులను హుటాహుటిన చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స



నిమిత్తం హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థలాన్ని నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు, చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ సందర్శించారు. స్థానిక పరిశ్రమల్లో తరచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానిక వెలిమినేడు, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన కార్మికులను ఆదుకోవాలని, రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు స్థానికులు పరిశ్రమ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి:



**రాజాపేట ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో పూడికలు తీసి స్టీలు వేసి లారీ లోడ్ సిమెంట్ దుర్వినియోగం చేశారని అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం రాజపేట మండలంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విఫలమైన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి స్థలంలో గుడిసెలు నిర్మించుకున్నటువంటి పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని దాదాపు 15 నుండి 20 సంవత్సరాల కాలం నుండి పేదలు అట్టి ప్రదేశంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు .దాదాపు 100 ఇండ్లకు పట్టా కాగితాలు ఇవ్వవలసి ఉంది కానీ కొంతమందికి మాత్రమే అట్టా కాగితాలు ఇచ్చారని వారు అన్నారు. ఎన్నికల సమయంలో స్థానిక శాసనసభ్యులు అనేక వాగ్దానాలు చేసి గెలిచిన తర్వాత కనీసం కాలనీ వైపు చూసిన దాఖలాలు లేవని వారు అన్నారు. ఇంటి స్థలాల విషయంలో అనేకసార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న పరిస్థితి లేదని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్థానిక శాసనసభ్యులు స్పందించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి పట్టా కాగితాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఇటికాల రామచంద్రం, సీనియర్ నాయకురాలు పబ్బోజు రాధమ్మ, సుజాత, నిర్మల, నరసింహ, బిబి కలమ్మ, అభిరాం తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పంచాయితీలో ముమ్మరంగా బోర్ల మరమ్మత్తు పనులు



**తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ పంచాయితీలో తాగునీటి పథకాలపై తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో తాగు నీటికి ఇబ్బంది లేకుండా సిబ్బందితో మండుటెండను సైతం లెక్కజేయకుండా దగ్గరుండి బోర్లు మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారు. గత వారం రోజుల నుండి బోర్ల మరమ్మత్తుల కార్యక్రమం ఊపందుకోగా, సిబ్బందితో దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు కూడా సర్పంచ్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పథకాలు

**తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**




తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పథకాలు సాధించారు. అవదూత దత్తపీఠం మైసూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ భగవద్గీత ఆన్‌లైన్ పోటీలలో 8 మంది విద్యార్థులు 18 అధ్యాయాలు, 738 శ్లోకాలను పఠించి, భగవద్గీత పోటీలలో విజేతలుగా నిలిచారని మే 10న గణపతి సత్యాతనంద స్వామి చేతుల మీదుగా అందుకోనున్నారని కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి తెలిపారు. వీరికి ఉపాధ్యాయిని శ్వేత శిక్షణనివ్వగా, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు విద్యార్థులను అభినందించారు.

## రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



**తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పినపాక గ్రామంలోని రేషన్ దుకాణాన్ని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి, వేసవి నేపథ్యంలో సాయంత్రం వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రేషన్ సరఫరా చేయాలని డీలర్‌ను కోరారు.

## అండర్-14 టెన్నిస్ బాల్ క్రికెట్ ద్వైపాక్షి సీరిస్‌కు నలుగురు విద్యార్థుల ఎంపిక

**తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**



మే నెలలో శ్రీలంకలో జరగబోయే అండర్-14 టెన్నిస్ బాల్ క్రికెట్ ద్వైపాక్షి సీరిస్‌కు యూనివర్శల్ విద్యాలయంకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ కనబరచడంతో జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 15 మంది సభ్యులను ప్రకటించిన నేపథ్యంలో నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, క్రికెట్ కోచ్ నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

## పోట్రు రంగారావుపై దేశ ద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

**తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటి సహాయ కార్యదర్శి పోట్రు రంగారావుపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన దేశ ద్రోహం కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ జిల్లా నాయకులు షేక్ లాల్‌మియా, కొండే వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచి పెడుతూ నిత్యం పేద ప్రజలకు, ఆదివాసీలకు మద్దతుగా ఉన్న రంగారావుపై దేశ ద్రోహం కేసు విధించడం దుర్మార్గ చర్యగా అభివర్ణిస్తూ కేంద్ర ప్రభుత్వం కేసు ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి. శ్రీనివాసరావు, గొడ్ల పుల్లమ్మ, జాని, వీరభద్రం, రాంబాబు, నర్సింహారావు, వెంకులు, పుల్లయ్య పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం..20కేసులు నమోదు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

జ బచ్చన్నపేట మండలంలో అక్రమ బెల్ట్ షాపుల నిర్వహణపై ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురితమైన "మత్తులో జోగుతున్న యువత" అనే వార్తా కథనంపై సీఎంఓ కార్యాలయం నుంచి వివరణ కోరగా.. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ అధికారికంగా స్పందించింది. ఆ వార్తలోని అంశాలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమార్కులపై తీసుకున్న చర్యలను వివరిస్తూ జిల్లా ఎక్సైజ్ అధికారి కె.అనిత ఒక ప్రకటన విడుదల చేశారు. మండలపరిధిలో అక్రమ మద్యం విక్రయాలపై జనగామ ఎస్.హెచ్.ఓ నేతృత్వంలో ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## ప్రత్యేక కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషిచేస్తా

**నర్మెట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

వరి ధాన్యం, మొక్కజొన్నల విక్రయాలలో రైతులు దళార్లను ఆశ్రయించవద్దని, కొనుగోలుకేంద్రాలలో వ్యవసాయ మార్కెట్లో నేరుగా అమ్ముకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. నర్మెట మండలంలోని మచ్చుపాడు, వెల్దండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్నలకు 2400 మద్దతు ధర ఉందని రైతులు తొందర పడి అమ్ముకోవద్దని ఆయన తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తనదృష్టికి తేవాలని తెలిపారు. కార్యక్రమంలో ం మౌనిక, లకపతి భానోత్ శంకర్ నాయక్, బాలాజీ, ఏవో వాకిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, ఆకుల వెంకట మల్లికార్జున్ పాల్గొన్నారు.

